నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 02 జూన్ 2024 | www.navatelangana.com

శ్రీ రాజేశ్వర పారా బాయిల్డ్ రైస్ మిల్లులో అగ్ని ప్రమాదం

నవ తెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని నర్సాపూర్ శివారులో గల శ్రీ రాజేశ్వర పారాబాయిల్డ్ రైస్ మిల్లులో శనివారం ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో గన్ని బ్యాగులున్న గోదాంలో షార్ట్ సర్క్యూట్ మూలంగా ప్రమాదం జరిగి గన్ని బ్యాగులు కాలిపోయాయి. రైస్‌మిల్ యజమాని భూపతి మాట్లాడుతూ ఉదయం అక్కడ పనిచేస్తున్న తమ సిబ్బంది గదిలో నుండి పొగలు రావడం గమనించినట్లు తెలిపారు. వెంటనే తనకు ఫోన్ చేయగా, ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఫైర్ ఇంజన్లు, మిల్లులో పని చేస్తున్న సిబ్బంది కలిసి మంటలను ఆర్పివేశారని తెలిపారు. సుమారుగా రూ.3 లక్షల విలువచేసే గన్ని బ్యాగులు కాలిపోయినట్లు తెలిపారు.

యోగ న్యాయమూర్తులుగా సిద్దిపేట సాధకులు ఎంపిక

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట కు చెందిన యోగ సాధకులు రాష్ట్రస్థాయి న్యాయమూర్తుల ఎంపిక పరీక్షల్లో న్యాయమూర్తులుగా ఎంపికయ్యారు. హైదరాబాదులో నాలుగు రోజులపాటు నిర్వహించిన మౌఖిక, లిఖిత, చర్చ మొదలగు విధానాల్లో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ లు సర్టిఫికెట్లను అందజేశారు. సిద్దిపేట జిల్లాకు చెందిన మంజుల రెడ్డి, కృష్ణలు ఉత్తీర్ణులయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ టెక్నికల్ జాయింట్ సెక్రెటరీ తోట సతీష్, సహాయ కార్యదర్శి రామ్ రెడ్డి, సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు తోట అశోక్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి స్వాగతం పలికిన హుస్నాబాద్ నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శనివారం హైదరాబాదులోని రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో హుస్నాబాద్ ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి, హుస్నాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షు బంక చందు, వెన్న రాజు, వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల కోడ్‌కు లోబడి..

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

నేడు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వేడుకలు

- అమర వీరులకు నివాళ్లు...జెండా విష్కరణ కార్యక్రమాలు
- రాజకీయ ఉపన్యాసాలకు తావులేదు
- ప్రజాప్రతినిధులందర్కీ ఆహ్వానం
- కలెక్టరేట్లలో జెండా ఎగురవేయనున్న కలెక్టర్లు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్ని ఎన్నికల నిబంధనావళికి లోబడి నిర్వహించనున్నారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ మూడు జిల్లాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ వేడుకలకు ఏర్పాటు చేశారు. ఈ నెల 4న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉన్నందున ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. అయితే రాష్ట్ర ఆవిర్భవం అనేది ప్రత్యేక వేడుక కావడంతో నిబంధనావళి మేరకు ఉత్సవాలు జరుపు కోవచ్చని ఈసీ అనుమతిచ్చింది. దీంతో ఈ నెల 2 వివిద సంస్థలు, గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు జరుపుకోనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సారి రాష్ట్ర ఆవిర్భవ వేడుకలు రావడంతో సీఎం రేవంత్ రెడ్డి సంబరాల్ని ఘనంగా నిర్వహించేందుకు సిద్దమయ్యారు. సోనియా గాంధీతో పాటు విపక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్‌ను సైతం ప్రత్యేకంగా ఆహ్వానించడం విశేషం.

జూన్ 2న వేడుకలు..

ఈ నెల 2న రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించేందుకు సిద్దమయ్యారు. 2వ తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ ఉద్యోగులందరూ విధిగా విధులకు హాజరు కావాల్సి ఉంటదని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతకుమారి స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమీకృత భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జెండా ఎగరవేయనున్నారు. కలెక్టరేట్‌లో ఉన్న అమర వీరుల స్థూపంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పిస్తారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేస్తారు. మెదక్ జిల్లా కలెక్టరేట్ సమీకృత భవనలో వేడుకలు నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ జాతీయ జెండా ఆవిష్కరిస్తారు. అమరవీరులకు నివాళ్లు అర్పిస్తారు. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ మను చౌదరి జెండావిష్కరణ చేస్తారు. వివిద ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో అధికారులు జెండా ఆవిష్కరణ చేస్తారు. గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు వేడుకలు నిర్వహిస్తారు. మున్సిపల్, జిల్లా పరిషత్, మండల పరిషత్‌తో పాటు పిఎసీఎస్‌లు, ఇతర సంస్థల ప్రజా ప్రతినిధులందర్నీ రాష్ట్ర ఆవిర్భవ వేడుకలకు ఆహ్వానం పలికారు. ప్రయివేట్ సంస్థలు సైతం రాష్ట్ర ఆవిర్భవ వేడుకలు నిర్వహించుకోనున్నారు.

ఎన్నికల నిబంధనావళ్లికి లోబడి

రాష్ట్ర ఆవిర్భవ వేడుకల్ని ఎన్నికల ప్రవర్తనా నియవావళికి లోబడి జరుపుకోవాలి. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులెవరైనా సరే ఎన్నికల నిబంధనలకు లోబడి ఉండాలి. రాజకీయ పరమైన ఉపన్యాసాలకు అవకాశంలేదు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు చేసిన విషయాల ప్రస్తావన చేయకూడదని ఈసీ చెప్పింది. రాజకీయంగా ప్రజల్ని ప్రలోభపెట్టేలా రెచ్చగొట్టేలా నాయకుల ఉపన్యాసాలు ఇవ్వకూడదని ఈసీ హెచ్చరించింది. రాజకీయ ప్రస్తావన లేని విషయాల్ని మాత్రమే మాట్లాడాల్సి ఉంటది. సంబరాల పేరిట అంబరాన్ని అంటేలా వేడుకలు చేయడం కూడా వీలుకాదు. కలెక్టరేట్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు రాష్ట్ర ఆవిర్భవ వేడులకు అవసరమైన ఏర్పాట్లు, డెకరేషన్ చేశారు.



వేడుకలకు సర్వం సిద్ధం : మెదక్ కలెక్టర్

నవతెలంగాణ-మెదక్

పది వసంతాల తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జిల్లా కార్యాలయాలు ముస్తాబయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అవతరణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించి ఆదివారం (జూన్ 2) ఉదయం జాతీయ జెండాలను ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించి ప్రసంగించనున్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన సాగుతున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో వారే జాతీయ జెండాలను ఆవిష్కరించనున్నారు, ఒక్కో ప్రత్యేకాధికారికి రెండు లేదా మూడు పంచాయతీలు ఉంటే వారి స్థానంలో పంచాయతీ కార్యదర్శి జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ భవనాలకు విద్యుద్దీప కాంతులతో అమర్చారు. ఈ వేడుకల్లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొనాలని సూచించారు. ఎలాంటి మినహాయింపు ఎవరికి లేదని, విశిష్టమైన వేడుకల్లో ప్రతి ఒక్కరు బాధ్యతగా పాల్గొనాలని ఆదేశించారు.





వాల్టా చట్టానికి తూట్లు.. యదేచ్ఛగా మట్టి తరలింపు

నవ తెలంగాణ- రాయపోల్

ఎలాంటి అనుమతులు లేకుండానే ఎవరి ఇష్టానుసారం వారే యదేచ్ఛగా మట్టిని తరలిస్తూ సహజ వనరులను విధ్వంసం చేస్తూ పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్నారు. చెరువులు, కుంటలలో ఇష్టారీతిగా పెద్ద పెద్ద గుంతలు తీసి మనుషులు, పశువుల మరణాలకు కారణమవుతున్నారు. చెరువులు కానీ కుంటలలో మట్టి తరలించాలంటే రెవెన్యూ శాఖ, నీటి పారుదల శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకొని వారి అవసరానికి నిమిత్తం మాత్రమే మట్టిని తరలించాలి. కానీ ఎవరి అనుమతి లేకుండానే పెద్ద పెద్ద టిప్పర్ లాంటి భారీ వాహనాలు హిటాచి, ప్రోక్లైన్ లతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఇలా వాల్టా చట్టం నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలించడం చట్టరీత్యా నేరం అయినప్పటికీ, ఎవరు కూడా పాటించడం లేదు.నిబంధనలకు విరుద్ధంగా భూ కాలుష్యం వనరుల విధ్వంసానికి పాల్పడుతున్నారు. రాయపోల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మామిడికుంట నుంచి గత మూడు నాలుగు రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండానే టిప్పర్ల సహాయంతో మట్టిని తరలిస్తున్నారు. మట్టిని గ్రామంలోని రైతులతో పాటు గజ్వేల్ కి తరలించడంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి, మట్టి తరలించే వాహనాలను అడ్డుకున్నారు. గ్రామస్తులు ఎవరి అనుమతులు లేకుండా గజ్వేల్ కి మట్టిని ఎలా తరలిస్తారని వాహనదారులను నిలదీశారు. సంఘటన స్థలానికి చేరుకున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ హిటాచి, టిప్పర్ వాహనాలు పోలీస్ స్టేషన్ కు తరలించి అక్కడ మట్టిని తరలిస్తున్న రామకష్ణ ఎవరి అనుమతితో మట్టి తరలిస్తున్నారని టిప్పర్లు సహాయముతో పెద్ద మొత్తంలో మట్టిని తరలించడం వాల్టా చట్టానికి విరుద్ధం మీకు ఎవరి అనుమతి ఇచ్చారు..?? అనుమతి లేకుండా ఎలా మట్టిని తరలిస్తారని ప్రశ్నించారు. అట్టి వాహనాలను రాయపోల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వాల్టా చట్టం ప్రకారం నిబంధనలు ఉల్లంఘించినందుకు చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయన్నారు. ఇదే విషయంపై రాయపోల్ తహసిల్దార్ దివ్యను వివరణ కోరగా మండల పరిధిలో ఎవరైనా సరే అనుమతి లేకుండా మట్టిని తరలిస్తే వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయి అన్నారు. కొత్తపల్లి గ్రామంలో మామిడికుంట నుంచి మట్టిని తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగిందని వాల్టా చట్టం ప్రకారం ఆ వాహనాల పై చర్యలు తీసుకోబడతాయన్నారు.

వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

- జూన్ 27న రాష్ట్ర వ్యాపితంగా హెలెన్ కెల్లర్ జయంతి ఉత్సవాలు
- జూలై 13న సిద్దిపేట జిల్లా 3వ మహాసభలు
- ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు భాస్కర్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు జి భాస్కర్‌లు కోరారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు జి భాస్కర్‌లు మాట్లాడుతూ సామాజిక ఘనంకాల విభాగం విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం 19 శాతం మంది చూపు, వినికిడి లోపం కలిగి ఉన్నారని, 8శాతం మంది బహుళ వైకల్యం కలిగి ఉన్నారన్నారు. 76శాతం మంది గ్రామీణ ప్రాంతంలో, 24శాతం మంది పట్టణ ప్రాంతంలో నివసిస్తున్నారన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వయేతార సౌకర్యాలు వికలాంగులకు అందడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది వికలాంగులు ఉంటే పెన్షన్స్ కేవలం 5.75లక్షల మందికే వస్తున్నాయన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను ప్రకటించి, ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గిస్తూ స్టేట్ సభర్డినేట్ సర్వీస్ రూల్స్ సవరించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ ప్రయివేట్ భాగస్వామ్యంతో ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని నిర్ణయం చేసినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న వివాహ ప్రోత్సాహకం నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధికారులు వారి వైఖరి మార్చుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. కవి, రచయిత, బాధిుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ 144వ జయంతి ఉత్సవాలు రాష్ట్ర వ్యాపితంగా జరుపుతున్నామన్నారు. జూన్ 27న రాష్ట్ర స్థాయి వికలాంగుల సాంస్కృతిక ఉత్సవాలు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నామన్నారు. జులై 13న జిల్లా మహాసభ ఎన్ పి ఆర్ డి సిద్దిపేట జిల్లా 3వ మహాసభ జులై 13న సిద్దిపేట పట్టణంలో నిర్వహిస్తున్నామని జిల్లా గౌరవ అధ్యక్షులు జి భాస్కర్ తెలిపారు. మహాసభల్లో జిల్లాలో వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు యం డి సాజీద్, జిల్లా ఉపాధ్యక్షులు తన్నీరు సాయిలు, కైలాసం, హరిదాసు, జిల్లా నాయకులు సత్యయ్య గౌడ్, కృష్ణవేణి, వెంకటేష్, ఐలవ్వ, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలను సందర్శించిన డీఈఓ

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ఆకునూరు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న తాడూరు, చిట్యాల, దానంపల్లి, కమలా యపల్లి, అర్జున్ పట్ల, ఆకునూరు పాఠశాలలను శనివారం జిల్లా విద్యా శాఖ అధికారి ఈ. శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రింకింగ్ వాటర్, మైనర్, మేజర్ వర్క్స్, టాయిలెట్స్, హ్యాండ్ వాష్ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఏక రూప దుస్తులు తయారు చేస్తున్న కుట్టు మిషన్ కేంద్రానికి వెళ్లి దుస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అది. కారి పి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు టి.శ్రీరాములు, కె.సంతోష్ రెడ్డి, పీ.ప్రవీణ, ఏ.వెంకటేశ్వర్లు, ఎండీ. ఖాయం పాషా, కె.సత్యనారాయణ, రామచంద్రారెడ్డి, ఎం.ఐలయ్య, కె.విజయ్ కుమార్, సీఆర్పీ కనకరాజు పాల్గొన్నారు.

అమ్మ అదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-మర్కుక్



అమ్మ అదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాలని ఈడబ్ల్యూ ఐడీసీ ఏఈ రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని దామర కుంట, చేబర్తి,తదితర గ్రామాలలోని పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అమ్మ అదర్శ పాఠశాలలో భాగంగా ఎంపికైన 21 పాఠశాలలో పనులను పాఠశాలలు ప్రారంభంలోగా పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టరుకు ,పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

రెవిన్యూ డివిజన్ సాధనకోసం పోరాటాన్ని కొనసాగిస్తాం

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధన కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని జేఏసీ, అఖిలపక్ష నాయకులు తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలోని ఓ కళాశాలలో రెవిన్యూ డివిజన్ జేఏసీ, అఖిలపక్ష నాయకుల సమావేశం తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ, అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ వెనుక బడ్డ చేర్యాల ప్రాంతం సరైన రాజకీయ నిర్ణయాలు లేకపోవడం వల్ల అవమానానికి గురవుతుందన్నారు. ఈ ప్రాంతాన్ని రక్షించుకునే బాధ్యత ఇక్కడ పుట్టి పెరిగిన ప్రతి ఒక్కరికి ఉందని, చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధన కోసం జరిగే పోరాటంలో రాజకీయ పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.గత 7 సంవత్సరాలనుండి చేర్యాల రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కోసం పెద్ద ఎత్తున్న ప్రజలు పోరాటంలో పాల్గొన్నారని, ఇది గమనించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు గత అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేర్యాల రెవిన్యూ డివిజన్ ప్రకటిస్తామని వాగ్దానం చేసి మాట తప్పారని పేర్కొన్నారు. వారిని నిలదీయడం కోసం, రెవిన్యూ డివిజన్ సాధనకై ఉద్యమాలను రూపొందించడం కోసం, భవిష్యత్తులో ఐక్య కార్యాచరణతో పథకం ప్రకారంగా అంచలంచెలుగా పోరాటాన్ని రూపొందిస్తామని తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరన్న, సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకటమావో, ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి నారాయణ రెడ్డి జేఏసీ నాయకులు బిజ్జ రాము, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మన్నె సత్యవర్ధన్, బీఎస్పీ అధ్యక్షుడు ముస్త్యాల రాజేష్,సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు,సిపిఎం నాయకులు ముస్త్యాల ప్రభాకర్, ఎర్రబోసు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



నిషేధిత గుట్కాలు పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

నవతెలంగాణ -హుస్నాబాద్‌రూరల్

ప్రభుత్వ నిషేధిత రూ. 9 వేల రూపాయల విలువ గల గుట్కాలను శనివారం హుస్నాబాద్ పట్టణంలో మహేశ్వర హెూల్ సేల్ కిరాణా షాప్ లో టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. గౌరిశెట్టి రవీందర్ నిషేధిత గుట్కాలు అమ్ముతున్నాడనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ , హుస్నాబాద్ పోలీసులు మహేశ్వర హెూల్ సేల్ కిరాణా షాప్ లో తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు అంబర్, బ్లూబుల్, మరియు గుట్కా ప్యాకెట్లు బ్లాక్ సిగరెట్స్ స్వాధీనం చేసుకుని ఎస్ ఐ తోట మహేష్ కేసు నమోదు చేశాడు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

ఆశాలకు పరీక్షల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి భాస్కర్ డిమాండ్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



ఆశాలకు నష్టం కల్గించే, ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఏఓ, డి ఎం హెచ్ ఓకు సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సం. లు, మైదాన ప్రాంతంలో గత 19 సం.ల నుంచి పని చేస్తున్నారన్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వ నిర్వహించిన అనేక శిక్షణలు పొందారన్నారు. .రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పని చేయడం, బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిసున్నారని తెలిపారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు. తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు. వీటితో పాటు గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారని కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు. (డబ్ల్యుహెచ్ఓ) ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించింది. ఇన్ని పనులు నిర్వహిస్తూ, ఇంత సీనియారిటీ ఉన్న ఆశా వర్కర్లకు మళ్ళీ కొత్తగా ఎగ్జామ్స్ నిర్వహించి కొత్తగా ఆశాల జ్ఞాపకశక్తిని మళ్ళీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే నిర్ణయాన్ని ముందుకు తేగా, ఆశాలు పెద్దఎత్తున పోరాటాలు చేయడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిందని తెలిపారు. ఆశాలకు కనీస వేతనం రూ.26,000/-లు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశాలకు నష్టం కల్గించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో జిల్లా సహాయ కార్యదర్శి.రవికుమార్. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, ప్రధాన కార్యదర్శి ప్రవీణ, ఆశాలు శ్యామల, వసంత,మంజుల,కవిత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



కారును ఢీకొట్టిన హార్వేస్టర్

ముగ్గురికి స్వల్ప గాయాలు

నవతెలంగాణ-బెజ్జంకి

డ్రైవర్ అజాగ్రత్తతో హార్వేస్టర్ కారు ఢీకొట్టగా ముగ్గిరికి స్వల్ప గాయాలైన సంఘటన మండల పరధిలోని తోటపల్లి గ్రామ స్టేజ్ రాజీవ్ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం సునీల్ కుమార్(34) తన భార్య వనిత, కుమారుడు వేదాన్స్‌తో కలిసి హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు కారులో వెళున్నారు. తోటపల్లి గ్రామ స్టేజ్ వద్ద ఊరిలో నుంచి రాజీవ్ రహదారిపైకి వస్తున్న హార్వేస్టర్ కారును ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గిరికి స్వల్ప గాయాలై కారు ఎడమవైపు ధ్వంసమైంది. హార్వేస్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

డప్పు కళాకారులకు డప్పుల పంపిణీ

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన కీ:శే. బొల్ల బోయిన పెంటయ్య యాదవ్, అల్లాడి కొమరయ్య యాదవ్‌ల జ్ఞాపకార్థం డప్పు కళాకారులు 24 మంది సభ్యులకు డప్పులను వారి కుమారుడు బొల్ల బోయిన ఐలయ్య యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ బొల్ల బోయిన ఐలయ్య యాదవ్ వారి తండ్రి పెంటయ్య యాదవ్, మామ అల్లాడి కొమరయ్య యాదవ్‌ల జ్ఞాపకార్థంగా డప్పులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్య, మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, మాజీ గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు మహేష్, బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులున్నారు.

సీతారాంపల్లి గ్రామంలో జరిగిన సంఘటనపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -నంగునూరు



సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండలంలోని సీతారాంపల్లి గ్రామంలో కుల వ్యవస్థ నేటికీ విషం చిమ్ముతుందని ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవులపల్లి రాజేందర్ మండిపడ్డారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో సీతారాంపల్లి గ్రామంలో జరిగిన సంఘటనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ గుడిలోకి రానివ్వకుండ అగ్రవర్ణాలు కుట్రలు చేయడం సహించరాదని అన్నారు. మనుషులంతా సమానమని స్టేజీల మీద వేదికల మీద మాట్లాడుతున్న నాయకులు మాటలు ఇలాంటి సమయంలో మౌనం వహించడం సిగ్గుచేటు అన్నారు. గుడి కట్టేది మేము, బడి కట్టేది మేము, గ్రామానికి ఎట్టి సేవ చేసేది మేము,మమ్మల్ని తోటి మనుషుల్లాగా చూడకుండా హనుమాన్ గుడిలోకి రానీయకుండా అడ్డుకున్న వారిపై పోలీసు శాఖ వారు వెంటనే స్పందించి వారిని రిమాండ్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా ఎడ్లబండ్ల ఊరేగింపు



నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో ఈదమ్మ గ్రామ దేవత జాతర ఉత్సవాల సందర్భంగా శనివారం ఎడ్లబండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుంచి గ్రామదేవతకు అభిషేకం, నైవేద్యాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ పూరవీధుల నుంచి ఎడ్లబండ్లను అలంకరించి డప్పు చప్పుళ్ల మధ్య కళాకారులను నృత్యాలతో ఎడ్లబండ్లను గ్రామదేవత ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో గ్రామంలోని ఆలయ పరిసరాలన్నీ కిటకిటలాడాయి. భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన డీఎల్పీఓ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హూసెల్లి, గంగ్వార్, ఖలీల్‌పూర్ గ్రామ పంచాయతీల్లో గల పల్లె ప్రకృతి వనం, స్మశానవాటిక, డంపింగ్ యార్డ్, నర్సరీ, క్రీడా ప్రాంగణంతో పాటు పలు అభివృద్ధి పనులను డీఎల్పీఓ అమృత శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా అభివృద్ధి పనులపై పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. వర్షాకాలంలో పారిశుధ్యం పనులపై చొరవ తీసుకోవాలన్నారు. వారి వెంట ఇన్చార్జ్ ఎంపీడీవో సురేష్, పంచాయతీ సెక్రెటరీ నాగభూషణం, వివేక్, శిల్ప ఉన్నారు.



డీసీసీబీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పుల్కల్

డీసీసీబీ బ్యాంకు సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు మేనేజర్ శ్రీలత అన్నారు. మండల కేంద్రంలో ఉన్న జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో 'ఇంటింటికి డీసీసీబీ' అనే నూతన పథకానికి సంబంధించిన కరపత్రాన్ని మేనేజర్ చేతుల మీదుగా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ పథకంలో భాగంగా (సహకార బచ్‌పన్ భరోసా) డిపాజిట్ పథకాన్ని తమ డీసీసీబీ బ్యాంకు నూతనంగా ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ పథకం 9 ఏండ్లలోపు చిన్నారులకు వర్తిస్తుందని డిపాజిట్ చేసిన మొత్తానికి 9ఏండ్లలో రెట్టింపు డబ్బు చెల్లిస్తారన్నారు. ఈ పథకం జూన్ 30 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. అలాగే బంగారు ఆభరణాలపై రుణాన్ని అత్యధికంగా ఒక గ్రాముకు రూ.50,000 రూపాయల వరకు పెంచడం జరిగిందన్నారు. సీనియర్ సిటిజెన్లకి డిపాజిట్లపై 8.25శాతం వడ్డీ అమలు చేస్తారని అలాగే ఆర్‌డి సదుపాయాన్ని బ్యాంకు ఖాతాదారులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ గ్రామ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ మురళి, బ్యాంకు క్యాషియర్ ముఖీమ్, ప్రశాంత్ మురళీకృష్ణ, బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

- కలెక్టర్ వల్లూరి క్రాంతి
- ఖాదీరాబాద్‌లో జొన్నల కేంద్రం పరిశీలన
- కొనుగోలులో జాప్యం పట్ల మండిపాటు



నవతెలంగాణ-పటీపల్లి

రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పీఏసీఎస్ సిబ్బందిని హెచ్చరించారు. మండల పరిధిలోని ఖాదీరాబాద్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆమె పరిశీలించారు. జొన్నలు తూకం వేయుటలో ఎందుకు జాప్యం జరుగుతున్నదని నిర్వాహకులపై మండిపడ్డారు. రోజుల తరబడి రైతులు ఎందుకు పడిగాపులు కాస్తున్నారని రైతుల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పీఏసీఎస్ సిబ్బంది కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దనే ఉద్దేశంతోనే వడ్ల, జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని.. అలాంటిది కేవలం కొనుగోలు బాధ్యతలు అప్పజెప్పినందుకే రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే మాత్రం సహించేది లేదన్నారు. ప్రతీ రైతుకు వరుస సంఖ్యలో టోకెన్ నెంబర్ అందజేసి సీరియల్‌గా అమ్మకాలు నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత ఉన్నప్పటికీ వాటిని అధిగమించి లారీల కొరతను తీర్చడం జరిగిందన్నారు. తూకం వేయుటలో అలసత్వం చూపకుండా స్పీడ్ పెంచాలన్నారు. సెంటర్ నిర్వాహకుల ద్వారా ఇబ్బందులు తలెత్తితే నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను చెప్పొచ్చని కలెక్టర్ సూచించారు. అప్పుడు సంబంధిత అధికారులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వైఖరి మార్చుకొని రైతులకు సహాయ సహకారాలు అందజేసి సాధ్యమైనంత మట్టుకు త్వరితగతిన తూకం వేయాలన్నారు. నిబంధనల మేరకే తరుగు తీయాలన్నారు. అనంతరం గ్రామంలోని ఫర్టిలైజర్ వెస్ట్‌సైడ్ దుకాణాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. నకిలీ విత్తనాలను విక్రయించి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట్ ఆర్డీవో, డిప్యూటీ తహసీల్దార్ షంబిరెడ్డి, ఏఈఓ మహేష్ చౌహాన్, ఎస్‌సీఎస్ సెక్రటరీ శ్రీకాంత్, కార్యదర్శి తదితరులు ఉన్నారు.



నాసిరకం విత్తనాలు విక్రయిస్తే.. లైసెన్స్ రద్దు

నవతెలంగాణ-ఝరాసంగం

అధిక ధరలకు రసాయన ఎరువులు, విత్తనాలను విక్రయించినా.. నాసిరకం విత్తనాలు అమ్మినా కఠిన చర్యలు తప్పవని స్థానిక తహసీల్దార్ సంజీవరావు హెచ్చరించారు. మండల కేంద్రమైన ఝరాసంగంలోని ఫర్టిలైజర్ దుకాణాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫర్టిలైజర్ యాజమాన్యాలు బ్లాక్ బోర్డుపై స్టాక్ వివరాలను ఉంచాలన్నారు. విత్తనాలు, ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పని సరిగా రశీదు అందజేయాలన్నారు. నాసిరకం విత్తనాలు, అధిక ధరలకు ఎరువులు అమ్ము తున్నట్టు ఫిర్యాదులు వస్తే లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి వెంకటేషం, పోలీసు సిబ్బంది ముత్యాలు తదితరులు ఉన్నారు.

మాతృత్వానికి మాయని మచ్చ..

కుడికుంట కాలువలో నవజాత శిశువును పడేసిన ఓ తల్లి..



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

అప్పుడే పుట్టిన నవజాత మగ మృత శిశువును మురికి కాలువలో పడేసి మాతృత్వానికి మాయని మచ్చను తెచ్చింది ఓ తల్లి. బొల్లారం మున్సిపల్ పరిధిలోని కుడికుంట మురికి కాలువలో అప్పుడే పుట్టిన ఓ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు పడేసి పోయారు. అయితే శనివారం సాయంత్రం మృత శిశువును స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గన్‌పార్క్ వద్ద జోగిపేట బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు జోగిపేట బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, బీర్ల శంకర్, వడ్ల శ్రీనివాస్, సుధాకర్ గౌడ్ తదితరులు హైదరాబాద్‌లోని గన్‌పార్క్‌కు శనివారం సాయంత్రం తరలివెళ్లారు. అమరవీరుల స్థూపానికి నివాళ్లర్పించారు.

విలేకరిని బెదిరించిన బీజేపీ కౌన్సిలర్ భర్త

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలో ఓ పార్కు కబ్జాపై కథనం రాసినందుకు ఓ పత్రికలో పనిచేస్తున్న విలేకరిని స్థానిక బీజేపీ కౌన్సిలర్ భర్త శ్రీకాంత్ రెడ్డి అసభ్య పదజాలంతో బెదిరించాడని.. ఈ విషయంపై జర్నలిస్ట్ నాయకులు మండిపడ్డారు. అనంతరం జర్నలిస్టు నాయకులు అంతా కలిసి సిఐ గంగాధర్‌ను కలిసి శ్రీకాంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఆయన పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



విలేకరని బెదిరించిన బొల్లారం బీజేపీకి చెందిన శ్రీకాంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్గోయి ప్రభాకర్ డిమాండ్ చేశారు. నవభూమి దిన పత్రిక జర్నలిస్టు నరసింహ రెడ్డిని అసభ్య పదజాలంతో బెదిరించిన శ్రీకాంత్ రెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి



(ఫైల్)

నవతెలంగాణ-కోహీర్

మండల పరిధిలోని బిలాల్పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేతరి బాబు శుక్రవారం రాత్రి జహీరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందు తూ మృతి చెందాడు. శనివారం మధ్యాహ్నం జరిగిన బాబు అంత్యక్రియల్లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రామలింగారెడ్డి, జెడ్పీటీసీ రాందాస్, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, శశిధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కే.నర్సింలు, విలేకరులు తుల్జారాం, నర్సింలు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యమకారులను గుర్తించడం హర్షణీయం



నవతెలంగాణ-కోహీర్

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరినీ గుర్తించి.. రేపటి రాష్ట్ర అవతరణ వేడుకలకు ప్రభుత్వం తరపున ఆహ్వానించడం హర్షణీయమని మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, విద్యుత్ జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలి దశ తెలంగాణ ఉద్యమంలో నిరంతర పోరాటం చేసినా.. అప్పటి ప్రభుత్వం పదేండ్ల పాటు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించకపోవడం చాలా నిరాశకు గురి చేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగం కల్పించడం అభినందనీయయమన్నారు. ప్రభుత్వం తరపున రేపు పరేడ్ గ్రౌండ్ హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొనేందుకు తనకు ఆహ్వానం అందిందని సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను గుర్తించిన రేవంత్ సర్కార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నారం గ్రామంలోని నూతన రామాలయ నిర్మాణ ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. హనుమాన్ చాలీసా, అన్నసంతార్పణ, అశేష భక్తజనంతో ఆలయం కిటకిటలాడింది. సుమారు 1500ల పైగా భక్తులు హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొని స్వామి వారి జయంతి వేడుకలను ఘనం గా నిర్వహించారు. గ్రామంలో నూతన ంగా నిర్మిస్తున్న సీతా రాముల ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని నిర్వాహకులు కోరారు. బొంతపల్లి పారిశ్రామికవాడలో యువకులతో కలిసి భక్తులు భారీ సంఖ్యలో ర్యాలీ తీశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ ఎక్కడికక్కడ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

నవతెలంగాణ-గుమ్మడిదల

ఫర్టిలైజర్ దుకాణాల్లో నాణ్యమైన విత్తనాలనే రైతులకు అందించాలని తహసీల్దార్ గంగాభవాని, మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాస్‌రావు, ఎస్సై మహేశ్వర్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల కేంద్రంలోని అధికృత ఫర్టిలైజర్ షాపులను శనివారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపుల్లో నిల్వ ఉన్న ఎరువులు, వివిధ రకాల విత్తనాలు, తదితర అంశాలను బ్లాక్ బోర్డ్‌పై రాసి ఉంచాలని దుకాణ యజమానులకు సూచించారు. స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. ఫర్టిలైజర్ షాపుల్లో అవకతవకలు జరిగినట్టు తమ దృష్టికి వస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జులై 1 నుంచి నూతన చట్టాల అమలు

- ప్రతీ ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

జులై 1 నుంచి నూతన చట్టాల అమలు అవుతాయని.. ప్రతీ ఒక్క పోలీస్ అధికారి కొత్త చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. నూతన చట్టాలపై అధికారులకు, సిబ్బందికి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తరగతులకు ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి రాధాకృష్ణ చౌహాన్ హాజరయ్యారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. జూలై 1వ తేది నుంచి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా జూలై 1వ తేది నుండి కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాల గురించి ప్రతీ ఒక్క అధికారి, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇందులో భాగంగా జిల్లా పోలీసులందరికీ విడతలవారీగా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. కొత్త చట్టాలైన (1) భారతీయ న్యాయ సంహిత, (2) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు (3) భారతీయ సాక్ష్యా అధినియం-2023.. వీటిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమన్నారు. కొత్త చట్టాలపై అవగాహణ రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యం అవుతుందని వివరించారు. అనంతరం జిల్లా జడ్జి రాధాకృష్ణ చవాన్ మాట్లాడుతూ.. మారిన సెక్షన్స్ చాప్టర్లను ప్రతి ఒక్కరికి క్లుప్తంగా వివరిస్తూ.. గత సెక్షన్లతో పోల్చినప్పుడే తొందరగా అవగతం అవుతాయన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమని, అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జీషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి, తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పుల గురించి వివరించారు. సిబ్బంది అడిగిన సందేహాలకు వివరణతో కూడిన సమాధానాలు ఇచ్చారు. అనంతరం అదనపు ఎస్పీ. ఎ. సంజీవ రావ్ మాట్లాడుతూ.. భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన చేయడం జరుగు తుందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఓలు, ఎస్ఐలు, స్టేషన్ రైటర్స్ యస్.బి. ఇన్‌స్పెక్టర్స్, మల్లేష్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, లాలూ నాయక్, నవీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులతో ప్రజలకు అవస్థలు

- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు



నవతెలంగాణ-ఝరాసంగం

పట్టణాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు రవాణా వ్యవస్థను సులబతరం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ నిర్మాణాలు చేపట్టే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదు. అసంపూర్తి పనులతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతూనే ఉన్నారు. రోడ్డు నిర్మాణ పనులు మధ్యలోనే నిలిపివేయడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఝరాసంగం మండల పరిధిలోని ఎల్గోయి గ్రామం నుండి జహీరాబాద్ పట్టణం వరకు బీటీ రోడ్డు రెండేండ్ల క్రితం మంజూరైంది. అయితే గడిచిన వర్షాకాల సమయంలో ఎల్గోయి నుంచి అల్గోల్ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల వరకు రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. కానీ పొట్టిపల్లి గ్రామం నుండి ఒక కిలోమీటర్ పొడవున సీసీ రోడ్డు పనులను, ఎల్గోయి, పొట్టిపల్లి శివారు మధ్యన కల్వర్టును నిర్మించకుండా మధ్యలోనే వదిలేశారు. దీంతో ప్రయాణికులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. తాజాగా శుక్రవారం రాత్రి ఎల్గోయి గ్రామంలో జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు హైదరాబాద్ పట్టణం నుంచి గ్రామానికి ఆటోలో బంధువులు బయలుదేరారు. పొట్టిపల్లి, ఎల్గోయి గ్రామ శివారులో కల్వర్టు నిర్మించకపోవడంతో రాత్రి 10 గంటల సమయంలో ఆ కాలువలో పడి వారికి తీవ్ర గాయాలయ్యాయి. మరొకరికి చేయి విరగడంతో వారిని ఆసుపత్రికి తరలించారు. ఇలా తరచూ ఆయా గ్రామ ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. మరో నాలుగు రోజుల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ పనులు ఇలాగే ఉంటే రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం లేకపోలేదు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే ఈ పనులను పూర్తి చేయాలని.. అలాగే పెండింగ్లో ఉన్న రోడ్డును సైతం పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.



జిన్నారంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల్ తారక్ నేతృత్వంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు నివారణకు సంబంధించిన అంశాలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. పొగాకు నివారణ అంశాలపై, పర్యావరణ రక్షణ సంబంధిత అంశాలపై, ప్రతిజ్ఞ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల తారక్ తో పాటు సిబ్బంది స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

సెంట్రల్ జైలును సందర్శించిన జిల్లా జడ్జి



నవతెలంగాణ-కంది

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర అధ్యక్షతన, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో శనివారంకంది మండలంలోని సెంట్రల్ జైలును తనిఖీ చేశారు. బరాక్‌లు, గదులు, వంటగది, బాత్రూం, జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించారు. ఖైదీలకు జైలులో ఉన్న సదుపాయాలు, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు. జైల్లో ఉన్న అన్ని ఖైదీల బరాక్‌లు క్షుణ్ణంగా పరిశీలించి వారికి కావాల్సిన అవసరాలు, సదుపాయాలన్నీ అందేలా చూడాలని జైలు సూపరింటెండెంట్‌కు తెలిపారు. ఖైదీలతో వారికి సమయానికి బెయిల్, ములకత్ అందుబాటులో అందుతున్నాయా లేదా అడిగి తెల్సుకున్నారు. కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయవాదులు లేని వారు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకి అర్జీ పెట్టుకున్నచో ఉచిత న్యాయ సేవలు పొందేందుకు న్యాయవాదిని నియమిస్తామన్నారు. ఖైదీలకు పెడుతున్న భోజనాన్ని జడ్జి రుచి చూశారు. ఖైదీల కోసం వండే కూరగాయలు, బియ్యం, పప్పు దినుసులు ఉన్న రూమును కూడా తనిఖీ చేశారు. వారితోపాటు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి (సీనియర్ సివిల్ జడ్జ్) బి. రమేష్, ట్రైనింగ్ జడ్జీలు ధనలక్ష్మి, కృష్ణ తేజ, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ దేవదాస్, రత్నాకర్, బాబు, వెన్నెల మరియు జైలు సూపరింటెంట్ భరత్, కోర్టు, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీలో డిపాజిట్ చేయండి.. అధిక లాభం పొందండి



నవతెలంగాణ-ఝరాసంగం

మండల కేంద్రంలో గల డీసీసీబీ బ్యాంకులో మండల ప్రజలు దీర్ఘకాలిక డిపాజిట్లు చేయడం ద్వారా అధిక లాభం పొందవచ్చని ఆ బ్యాంకు మేనేజర్ రాజు తెలిపారు. బ్యాంకు పరిసర ఆవరణంలో 'ఇంటింటికి డీసీసీబీ బ్యాంకు' అనే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. డీసీసీబీ బ్యాంకు కల్పిస్తున్న సాహకార బచ్ పన్ భరోసా స్కీం, రికరింగ్ డిపాజిట్ స్కీంలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల చివరి వరకు డిపాజిట్ స్కీంల్లో చేరి ఖాతాదారులు అధిక వడ్డీని పొందాలని సూచించారు. బచ్ పన్ భరోసా స్కీమ్లో 10 ఏండ్లపు పిల్లలు చేరితే 9ఏండ్లలోనే రెండింతలు డబ్బు అధికంగా పొందవచ్చని, ఈనెల చివరి లోపు నూతన ఖాతా తెరిచే వారికి ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. బంగారు ఆభరణాలపై 10 గ్రాములకు రూ.50 వేలు ఋణం పొందవచ్చని, లాకర్ సదుపాయం కూడా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్, ఏపీఎం బాలకృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ హారిక, సీసీలు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యా దోపిడీని అరికట్టాలి

- అడ్మిషన్ల పేరుతో వ్యాపారాలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్
- సంగారెడ్డిలో ప్రారంభమైన సీపీఐ(ఎం) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు



నవతెలంగాణ-సంగారెడ్డి

నూతన విద్యా సంవత్సరం మొదలుకాక ముందే ప్రయివేటు స్కూల్స్, కార్పొరేట్ కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్యా వ్యాపారాన్ని ప్రారంభించాయని.. కొన్ని కార్పొరేట్ స్కూల్స్‌లో ఎల్కేజీలో పిల్లలను జాయిన్ చేయాలంటే కనీసం రూ.లక్ష చెల్లించాల్సినా పరిస్థితి ఏర్పడిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ఆరోపించారు. స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో సీపీఐ(ఎం) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు శనివారం ప్రారంభించారు. ఈ సమావేశానికి భూపాల్ హాజరై మాట్లాడుతూ.. ప్రతీయేడు కార్పోరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచుకుంటూ పోతున్నాయన్నారు. మెరుగైన ఉచిత విద్య, వైద్యం ప్రతి కుటుంబానికి ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేక మంది పేద కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లల విద్య కోసం తాహతుకు మించి ఖర్చు చేస్తూ అప్పులు పాలవుతున్నారన్నారు. ఫీజుల దోపిడీపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇదో వ్యాపారంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమానులు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాలతో అద్భుతంగా పనిచేసేలా ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం కార్పోరేట్ విద్యా సంస్థలలో ప్రోత్సహించే విధంగా చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేవు, బాలికలకు టాయిలెట్లు లేవు, ఉన్నా నీటి వసతి లేదు, వాటిని రోజు శుభ్రం చేసేవారు లేరని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తారనీ ప్రశ్నించారు. ఇప్పటికీ ప్రభుత్వ విద్యా సంస్థల్లో పనిచేసే టీచర్లు, లెక్చరర్లు అత్యున్నత ప్రతిభ కలిగినవారే ఉన్నారన్నారు. వారంతా తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయి నియామక పరీక్షల్లో ఉత్తీర్ణులై ఎన్నికైనవారే అని అన్నారు. అయితే, ప్రభుత్వ విధానాలే ప్రభుత్వ విద్యాలయాల్లో బోధనను పడకేసేలా చేస్తున్నాయన్నారు. బోధనాభ్యసన విషయాల్లో విద్యాశాఖ అధికారుల అసంబద్ధ నిర్ణయాలవల్ల టీచర్లు స్వేచ్ఛగా చదువు చెప్పలేకపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, మల్లేశం, రాజయ్య, సాయిలు, నాయకులు ప్రవీణ్, యాదగిరి, నర్సింలు, విద్యా సాగర్ తది తరులు పాల్గొన్నారు.

గంగా భవాని వార్షికోత్సవంలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి



నవ తెలంగాణ-వెల్దుర్తి : మండల కేంద్రంలో ఉన్న శ్రీ గంగాభవాని మాత 36వ వార్షికోత్సవం సందర్భంగా రెండు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శనివారం బోనాల ఉత్సవాలను గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏడాది వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని గంగభావాని మాతకు ప్రత్యేక ప్రార్థన చేస్తున్నట్లు తెలిపారు. చెరువులు కుంటలు సమృద్ధిగా నిండి మత్స్యకారులు సుఖ సంతోషాలతో ఉండాలని గంగాభవాని మాత ఆశీర్వాదం దీవెనలు మెండుగా ఉండాలని కోరుకున్నారు. రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి జిల్లా నాయకుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి , నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, తలారి మల్లేష్ ఆంజనేయులు, మల్లేష్ చారితో పాటు గంగపుత్రులు పాల్గొన్నారు.

బచ్చన్ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డీసీసీబీ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ టౌన్



డీసీసీబీ ఆధ్వర్యంలో డిపాజిట్ సేకరణ మహోత్సవం సందర్భంగా శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని డీసీసీ బ్యాంకులో ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ పీఈసీఎస్ చైర్మన్ హనుమంత రెడ్డి, అసిస్టెంట్ జర్నల్ మేనేజర్ మహేష్ హాజరయ్యారు. వారు ఇంటింటికి డీసీసీబీ సేవల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ డీసీసీబీలో స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రుణాలు బంగారంపై రుణం తక్కువ వడ్డీకే ఇస్తున్నామని, డిపాజిట్లపై అన్ని బ్యాంకుల కంటే అధిక వడ్డీ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి కొత్త రుణాలు తీసుకోవాలన్నారు. డీసీసీబీలో లాకర్ సౌకర్యం, సహకార బచ్చన్ భరోసా డిపాజిట్ దారులకు చిన్నారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బ్యాంక్ మేనేజర్ సౌభాగ్య, ఫీల్డ్ ఆఫీసర్ అభినవ్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో రబ్బర్ బుల్లెట్‌లకు కూడా వెనకడుగు వేయలేదు

ఉద్యమ నాయకుడు మలోతు మంగ్యానాయక్

నవతెలంగాణ-మనోహరాబాద్



తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా సాగిన ఉద్యమంలో రబ్బర్ బుల్లెట్‌లకు కూడా వెనకడుగు వేయకుండా ఉద్యమంలో పాల్గొన్నట్టు తెలంగాణ ఉద్యమ నాయకుడు మాలోతు మంగ్యానాయక్ పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా జరిగిన ఉద్యమ స్మృతులను ఆయన వివరించారు. 2004 తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం ప్రారంభం నుంచి రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్నట్టు తెలిపారు. ఉద్యమ నాయకుడు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సాగించిన ధీర ఉద్యమంలో తాను కూడా పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఆనాడు ఉద్యమాన్ని అణచివేయడానికి ఆంధ్రపాలకులు ఎంతగానో కుట్రలు చేసినప్పటికి కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి నిరాహారదీక్షలు చేసి రాష్ట్రాన్ని సాధించి జాతిపితగా పేరుగాంచారన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో తాను ఏవి కాలేజ్ క్యాంపస్‌లో చదువుకుంటున్నప్పటికి కేసీఆర్ ఇచ్చిన ప్రతి నిరసన పిలుపుతో చురుగ్గా పాల్గొన్నట్టు తెలిపారు. సకల జనుల సమ్మె, సిద్దిపేట నిరాహార దీక్ష, వరంగల్ నిరాహార దీక్షలాంటి వాటిలో కూడా నాయకులతో కలిసి పాల్గొన్నానని క్యాంపస్‌లో ఆనాటి ఆంధ్రాపాలకులు విద్యార్థులపై రబ్బర్ బుల్లెట్‌లతో దాడులు చేసిన ఘటనలో తనకు బుల్లెట్ తగిలినప్పటికి ఉద్యమంలోనే కొనసాగినట్టు మంగ్యానాయక్ తెలిపారు. రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం పూర్తి సంక్షేమం అభివృద్ధిలో సాగిందని మంగ్యానాయక్ పేర్కొన్నారు.

ఏకరూప దుస్తులను పరిశీలించిన అడిషనల్ డీఆర్డీఓ సరస్వతి

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోనీ విద్యార్థుల దుస్తుల కుట్టు పనులను అడిషనల్ డీఆర్డీఓ బి.సరస్వతి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం మెదక్ జిల్లాలోని చేగుంట, హవేల్ ఘనపూర్, మెదక్, నార్సింగి, నిజాంపేట, రామాయంపేట, శంకరంపేట,(ఆర్) తూప్రాన్, వెల్దుర్తి, మండలాల విద్యార్థులకు దుస్తులను అందించడమే ఏకైక లక్ష్యంగా మహిళా సంఘాల చేత 800 మంది మహిళల చేత దుస్తులను కుట్టించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వకుండా మహిళా సంఘాలకే దుస్తులను కుట్టడానికి ఇవ్వడంతో ఉపాధి కల్పించినట్లు అవుతుందన్నారు. జూన్ 8 వరకు ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలన్నారు. 15979 మంది బాలురు, 15359 మంది బాలికలు, మొత్తం 31338. ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకట్, ఎపిఎం రాములు, డిఎంజి నాగరాజు, సిసిలు సరూప, లక్ష్మి ,స్వామి, విజయలక్ష్మి, కిషన్, ఆపరేటర్ స్వామి, కుట్టు మిషన్ల కటింగ్ మాస్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

ఇంటింటికి డీసీసీబీ సేవలు

ఎంపీపీ జంగం శ్రీనివాస్, బ్యాంకు మేనేజర్ కలీముద్దీన్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్



ఇంటింటికి డీసీసీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్, డీసీసీబీ మేనేజర్ కలీముద్దీన్‌లు అన్నారు. శనివారం పెద్ద శంకరంపేటలోని డీసీసీబీలో ఇంటింటికి డీసీసీబీ సేవల కార్యక్రమం డిపాజిట్ల సేకరణ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీసీసీబీ ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వీణ సుభాష్ గౌడ్ మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ పీఏసీఎస్ అల్లాదుర్గం చైర్మన్ దుర్గారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు చంద్రశేఖర్, భానుచందర్, తుకారాం, డీసీసీబీ సిబ్బంది ఖాతాదారులు మహిళా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రాంరెడ్డిని కలిసిన ఆలయ ధర్మకర్త, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త, బీఆర్ఎస్ మెదక్ జిల్లా సీనియర్ నాయకులు గోల్కొండ కిషన్ రావు దేశముఖ్, మాజీ కలెక్టర్, మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకటరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వెంకటేశ్వర స్వామి వారి మెమొంటోను అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ విషయాలపై చర్చించుకున్నామని తెలిపారు. జూన్ 4వ తేదీన మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా వెంకట్రాంరెడ్డి విజయం ఖాయమని, భారీ మెజారిటీతో గెలుపొందుతున్నామని, గోల్కొండ కిషన్ రావు దేశ్ముక్ ధీమా వ్యక్తం చేశారు.

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి, వడ్ల తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా వ్యాప్తంగా 2.69 లక్షల మెట్రిక్‌టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైస్ మిల్లులలో వరి ధాన్యం నిల్వ చేయడానికి స్థలం లేకపోవడంతో గద్వాల్ 20వేల మెట్రి టన్నులు, 10 వేల మెట్రిక్ టన్నులు మహబూబ్ నగర్, 10వేల మెట్రిక్ టన్నులు సిద్దిపేట జిల్లాలకు తరలించామన్నారు. జిల్లావ్యాప్తంగా 334 నుండి 440 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని నేటితో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసివేస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో 100% వరి ధాన్యం కొనుగోలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఆర్ఐ గంగాధర్ గౌడ్, వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ, సొసైటీ చైర్మన్ బాపు రెడ్డి, ఏపీఎం రాములు, వ్యవసాయ విస్తీర్ణధికారి కావేరి,గ్రామ కార్యదర్శి నర్సింలు, సీఈఓ శోభారాణి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలకు ఎన్నికలు

జిల్లా సహకార సంఘాల అధికారిని కరుణ

నవతెలంగాణ-మెదక్

రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు జూన్ 6వ తేదీ నుంచి జూన్ 28వ తేది లోపల మెదక్ జిల్లాలోని 68 ప్రాథమిక మత్స్య సహకార సంఘాలకు, 1 ప్రాథమిక గొర్రెల సహకార సంఘము, 1 కల్లుగీత కార్మికుల సహకార సంఘమునకు ఎన్నికలు జరుగుతాయని జిల్లా సహకార సంఘాల అధికారిని కరుణ శనివారం తెలిపారు.

ప్రమాదవశాత్తు కార్మికుడి మృతి

నవతెలంగాణ-మనోహరాబాద్

స్టీల్ పరిశ్రమలో పైపులను లోడ్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో తీవ్రగాయాలైన కార్మికుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని కాళ్ళాకల్ శివారులోని ఎంపీఎల్ స్టీల్ పరిశ్రమలో శనివారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాళ్ళాకల్ గ్రామ శివారులో గల ఎంపీఎల్ పరిశ్రమలో ఒరిస్సా రాష్ట్రం నింపాడా గ్రామానికి చెందిన అశోక్‌కుమార్‌రౌత్ (46) గత ఐదు సంవత్సరాలుగా పరిశ్రమలో పైపులు లోడ్ చేసే పనులు నిర్వహిస్తున్నాడు. కాగా శనివారం ఉదయం డీసీఎం వ్యానులో పైపులను లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పరిశ్రమ యాజమాణ్యం కార్మికుడిని మేడ్చల్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్సకై తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కార్మికుడు మృతి చెందాడు. దాంతో మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబసభ్యులు అందుబాటులో లేకపోవడంతో ఫిర్యాదు రాలేదని మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

మృతుడి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి

ఎంపీఎల్ పరిశ్రమలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ.25 లక్షల నష్ట పరిహారాన్ని ఇవ్వాలని సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా అనేక సార్లు పరిశ్రమలలో తరుచూ ప్రమాదాలు జరుగుతూ కార్మికులు మృతి చెందుతున్నా ప్యాక్టరీస్ ఇన్స్‌పెక్టర్ తనిఖీలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఇతర రాష్ట్రాల కార్మికుల చేత పరిశ్రమల యాజమాన్యాలు లేబర్ చట్టాలను ఉల్లంఘిస్తూ వారిని శ్రమదోపిడికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. వారికి సరైన ఈఎస్ఐ, పీఎఫ్, కనీస వేతనాలు అమలు లాంటి సౌకర్యాలను కూడా కల్పించడంలేదని పేర్కొన్నారు. ఎంపీఎల్ పరిశ్రమలో మృతి చెందిన కార్మికుడికి వెంటనే రూ.25 లక్షల నష్ట పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా కొన్ని పరిశ్రమలలో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన కార్మికులు మృతి చెందితే వారిని గుట్టుచప్పుడు కాకుండా వారి స్వంత రాష్ట్రాలకు పంపించేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ కాని ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్ పరిశ్రమను సందర్శించి పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. .



విత్తనాల పంపిణీని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-నార్సింగి

రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో అధికారులతో కలిసి శనివారం ఆకస్మిక తనిఖీలు చేశారు. మండలంలో పచ్చిరొట్ట పంట లైన జీలుగా విత్తన పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాహుల్ రాజ్ మాట్లాడుతూ మండలానికి ఇప్పటివరకు 170 క్వింటాళ్ల జీలుగ విత్తనాలకు 169.80 క్వింటాళ్లు, పెద్ద జనుము 60 క్వింటాలకుగాను 60 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ జరిగిందని వివరించారు. జీలుగా జనుము విత్తనాలను నేలలో వేసి 40 రోజులపాటు పెంచి భూమిలో కలియ దున్నినట్లయితే భూమిలో సేంద్రియ కార్బన పదార్థం పెరిగి, భూమికి మేలు చేసే సూక్ష్మజీవుల వృద్ధి, వానపాముల సంతతి పెరగడం వల్ల పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. భూమి భౌతిక స్థితి, రసాయన స్థితిలో మార్పు వల్ల పంట వేర్ల పెరుగుదల సులువుగా జరిగి పంటల దిగుబడి పెరిగి నేలలో ఉదజని స్థిరీకరించి, నేలలో తేమను నిలుపుకునే శక్తి పెరగడం ద్వారా పంట కాలంలో నీటి వినియోగం తగ్గుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా 60 శాతం సబ్సిడీపై జీలుగా, జనుము విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారుగా 80 శాతం పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ పూర్తయిందని, మిగిలిన 20 శాతం విత్తనాల పంపిణీ కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. రైతులు కేవలం ఒకే బ్రాండ్ విత్తనాలపై కాకుండా అన్ని రకాల ప్రత్తి విత్తనాలు వారి నేలకనుగుణంగా వేసుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చని వివరించారు. నాణ్యమైన విత్తనాలు అందజేసే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు విత్తన డీలర్ల దుకాణాలను వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ కలిసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ కల్తీ విత్తనాల నిరోధించడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. విత్తన లైసెన్సు కలిగిన దుకాణాలలో మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా బిల్లులను, విత్తన ప్యాకెట్లను పంట అందేవరకు జాగ్రత్తపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి, నార్సింగి తహశీల్దార్ షేక్ కరీం, ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-నార్సింగి

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా పేరుపొందేలా పాఠశాలలను తయారు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తనిఖీల్లో భాగంగా మండల గ్రామమైన జప్తి శివునూర్ ప్రభుత్వ పాఠశాలను రాహుల్ రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో జరుగుతున్న సంప్ నిర్మాణం, ఎలక్ట్రిసిటీ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు రెండో విడతకు గాను అడ్వాన్సు గా మరొక 25 శాతం నిధులను విడుదల చేయడం జరిగిందని, ఇప్పటి వరకు మొత్తం 50 శాతం నిధులు విడుదల చేశామని తెలిపారు. విడుదల చేసిన రుసుముతో అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పనులను జూన్ 5 వ తారీఖు లోగా పూర్తి చేయాలని డీఈ, ఏఈ లను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమంలో గ్రామంలోని బడి మానేసిన పిల్లలు అందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు ఆధునికతను సంతరించుకొని ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను సకాలంలో వేగవంతంగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, పాఠశాలలు ప్రారంభం అవడానికి రెండు రోజుల ముందే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పాఠశాలల తనిఖీకి సెంట్రల్ టీం వచ్చినా పిల్లలకు అన్ని వసతులను ఏర్పాటు చేశామని గర్వంగా చెప్పుకునేలా ఉండాలన్నారు. ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, టెక్స్, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజన వసతులు అందిస్తున్నామని, తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారికి మంచి భవిష్యత్తు ను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ కరీం, ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్, అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో రెండిళ్లలో దొంగతనం



కొప్పులపల్లిలో రూ.85 వేలు, చేరిలాలో రూ.2.50 లక్షల నగదు చోరీ

బాధితుల ఫిర్యాదు మేరకు క్లూస్ టీం వేలిముద్రల సేకరణ

తూప్రాన్ సీఐ కృష్ణ వెల్దుర్తి ఎస్ఐ నవత గౌడ్ కేసు నమోదు దర్యాప్తు

నవతెలంగాణ-వెల్దుర్తి: మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పోతుల గూడ శ్రీను ఇంట్లో నుంచి రూ.85 వేలు దోచుకెళ్లినట్లు శనివారం తెలిపారు. మండల పరిధిలోని చేరిలా గ్రామానికి చెందిన వడ్డే కిష్టయ్య ఇంట్లో నుంచి రెండున్నర లక్షల నగదు, ఏడు గ్రాముల బంగారు ఉంగరం, 20 తులాల వెండి పట్టే గొలుసులు చోరీకి గురైనట్లు బాధితుడు తెలిపాడు. ఈ మేరకు బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా తూప్రాన్ సిఐ కృష్ణ, వెల్దుర్తి ఎస్ఐ నవత గౌడ్‌తో కలిసి చోరీ జరిగిన సంఘటన స్థలానికి క్లూస్ టీంతో కలిసి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొప్పులపల్లి గ్రామానికి చెందిన పోతుల గూడ శీను వడ్లు అమ్మగా వచ్చిన రూ.85 వేలను ఇంట్లో బీరువాలో పెట్టి ఊరికి వెళ్లి తిరిగి వచ్చే లోపు చోరీ అయినట్లు తెలిపారు. చేరిలా గ్రామానికి చెందిన వడ్డెర కిష్టయ్య తన పొలం విక్రయించగా వచ్చిన భయానా డబ్బులు రూ.2.50 లక్షలు నగదు బీరువాలో పెట్టి ఊరికి వెళ్ళినట్లు తెలిపారు. శనివారం వచ్చి చూసే సరికి దర్వాజా పగలగొట్టి ఇంట్లో చొరబడి బీరువా బద్దలు కొట్టి నగదు ఎత్తుకెళ్లినట్లు పోలీస్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు వ్యక్తులపై ఫిర్యాదు చేసినట్లు తూప్రాన్ సీఐ కృష్ణ వెల్దుర్తి ఎస్ఐ నవతా కూడా తెలిపారు. ముగ్గురిని అదుపులోని తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు.

బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి



అమ్మ ఆదర్శ కమిటీలు నిర్మాణాత్మకంగా పనిచేయాలి

బడిడు పిల్లలను బడిలో చేర్పించాలి.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-నిజాంపేట్

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం స్థానిక ఎంపీడీవో అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు చేస్తున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల నోడల్ ఆఫీసర్ యాదగిరి హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజిరెడ్డి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల మండలం మొత్తంలో 19 పాఠశాలలలో నీళ్ల సంపులు లెట్రిన్ బాత్రూంలో ఫ్యాన్లు నల్లాల కలెక్షన్స్ పనులు జరుగుతున్నాయని ఈ పనులు ఈనెల ఐదో తారీకు వరకు అన్ని పాఠశాలలలో అమ్మ ఆదర్శ కమిటీలు బాధ్యతగా పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు నిధుల కొరత లేదన్నారు. అదేవిధంగా ఈనెల 3 తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించి బడిడు పిల్లలను 4 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయసు గల పిల్లలను బడిలో చేర్పించే విధంగా అమ్మ ఆదర్శ కమిటీలు పూర్తిస్థాయిలో పనిచేయాలని తెలిపారు. అమ్మలాంటి ఎస్ హెచ్ జి గ్రూపుల మహిళలతో పాఠశాల అభివృద్ధి చెందుతాయని గతంలో ఎస్ఎంసి కమిటీల మాదిరిగా అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని. వీటి ద్వారా బడీడు పిల్లలు పాఠశాలలో చేర్పించే అవకాశం ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య మధ్యాహ్నం భోజనం ఉచిత డ్రస్సులు పాఠ్యపుస్తకాలు మంచి క్లాస్ రూమ్స్ క్వాలిఫైడ్ టీచర్లతో మౌలిక సదుపాయాలతో ఉచిత ప్రాథమిక విద్య విధానం కొరసాగుతుందని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమీక్షలో పాల్గొనే విధంగా సమావేశాలు సమీక్షలు ఏర్పాటు చేసి పిల్లలను బడిలో చేర్పించే విధంగా ప్రయత్నాలు జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేందర్, ఏపీఎం రాములు ఆయా గ్రామాల కార్యదర్శులు సీసీ స్వరూప ఆయా గ్రామాల వివోలు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవం

శోభాయమానంగా పల్లకి సేవ

నవతెలంగాణ-పాపన్నపేట



మండల పరిధిలోని పాత లింగయ్య పల్లిలో హనుమాన్ ఆలయ పదవ వార్షికోత్సవం కనుల పండుగగా జరిగింది. వార్షికోత్సవం సందర్భంగా 21 రోజుల నుంచి కఠోరమైన హనుమాన్ దీక్ష చేపట్టిన హనుమాన్ మాలదారులు శనివారం ఇరుముడి వేసుకొని కొండగట్టుకు బయలుదేరారు. అంతకుముందు ఆలయంలో అభిషేకం, చందనోత్సవం, యాజ్ఞం, వివిధ ప్రత్యేక పూజలు చేపట్టి గ్రామ పురవీధుల గుండా హనుమాన్ ఉత్సవిగ్రహంతో భజన కీర్తనల మధ్య పల్లకి సేవ నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని పోటీపడుతూ పల్లకి సేవలో పాల్గొన్నారు... చికోడ్ సొసైటీ చైర్మన్ దత్త రాజు దంపతులు. దానయ్య దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాణి కిష్టయ్య, మల్లేశం, లింగం, దుర్గా గౌడ్, శంకర్ గౌడ్, సాయ గౌడ్, కిష్టా గౌడ్, ఆంజనేయులుతో పాటు హనుమాన్ మాలదారులు గ్రామస్తులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎంపిక కావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల మరమ్మత్తుల నిమిత్తం, అనగా సంపు, కరెంటు ఫిట్టింగ్, బాత్రూంలు, మూత్రశాలలు, కిటికీలు, డోర్లు తదితర వాటి కోసం రూ.10.10 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఆ పనులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. జూన్ 5 వరకు పనులు పూర్తి కావాలని ప్రభుత్వ ఆదేశాలు ఉండగా, ఇప్పటికీ దాదాపు 70 శాతం పనులు పూర్తయ్యాయి. జూన్ 5 వరకు పనులు పూర్తి చేస్తామంటూ కాంట్రాక్టర్లు తెలిపారు.

గజ్వేల్ లో ప్రారంభమైన యన్‌సీసీ శిక్షణా శిబిరం



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ స్థానిక బాలుర సముదాయంలో సంగారెడ్డి బెటాలియన్ ఆధ్వర్యంలో యన్‌సీసీ సంయుక్త శిక్షణా శిబిరం ప్రారంభమైనట్లు కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పీ యస్ నందా తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. జూన్ ఒకటో తేదీ నుంచి జూన్ పదో తేదీ వరకు సంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, సిద్ధిపేట, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల నుండి దాదాపు ఆరు వందల మంది కాడెట్లు హాజరు కానున్నట్లు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ మధుసూదన్ రావు తెలిపారు. దాదాపు మూడు సంవత్సరాలుగా సంగారెడ్డి బెటాలియన్ ఆధ్వర్యంలో గజ్వేల్ బాలుర సముదాయంలో విజయవంతంగా నడుపబడుతున్న ఈ సంయుక్త శిక్షణా శిబిరంలో యోగా, కవాతు, ఫైరింగ్, మ్యాప్ రీడింగ్, వ్యక్తిత్వ వికాస తరగతులు, క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణను అందించడానికి ఇరవై మంది శిక్షణా అధికారులు పది మంది యన్ సీ సీ అధికారులు పాల్గొననున్నట్లు గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యన్ సీ సీ ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ భవాని తెలిపారు.

పార్టీ విధేయులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలి

కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు కలీముద్దీన్



నవ తెలంగాణ - సిద్దిపేట

కష్టకాలంలో కూడా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉంటూ, పార్టీ మనుగడకు కృషిచేసిన తనలాంటి వారికి రాష్ట్ర నాయకత్వం నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు కలీముద్దీన్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ తాను విద్యార్థి దశ నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పని చేశానని, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్, మైనారిటీసెల్ విభాగాలలో అనేక బాధ్యతలు నిర్వహించి, పార్టీ అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. సిద్దిపేట అసెంబ్లీ నుండి పోటీ చేయడానికి నాలుగు సార్లు మైనార్టీ కోటలో అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. కానీ తనకు అవకాశం దక్కలేదని, ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తనలాంటి పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు.

మెట్టు హనుమాన్ దేవాలయ 15 వ వార్షికోత్సవం

హజరైన మాజీ మంత్రి రేణుక చౌదరి



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని మెట్టు హనుమాన్ దేవాలయం 15వ వార్షికోత్సవాన్ని మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ములుగు మండలాధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు కడపల నర్సింహ్మా రెడ్డి, దామరకుంట కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్,గుండా శ్రీనివాస్ గుప్తా, గుర్రాల నర్సింలు,ర్యాకం యాదగిరి,వనం అంజనేయులు,రవి గౌడ్,శంకర్ యాదవ్, తదితరులున్నారు.

కర్బుజ కాయ మీద హనుమంతుని చిత్రం



నవ తెలంగాణ -గజ్వేల్

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం కర్బూజ కాయను ఉపయోగించి వినూత్న ఆలోచనతో హనుమాన్ చిత్రాన్ని చిత్రించి ప్రత్యేకంగా పూజించి తన భక్తిని చాటుకున్నారు గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామనామం ఎక్కడ వినిపిస్తుందో అక్కడ హనుమ ఆనంద భాష్పాలతో కొలువై ఉంటాడన్నారు.

పరిస్థితి విషమించి కూలీ మృతి

నవతెలంగాణ-బెజ్జంకి

దంపతులిద్దరు మధ్య గొడవ తలెత్తడంతో పురుగుల మందు సేవించి ఆత్మహత్య పాల్పడిన కూలీ చికిత్స పొందుతూ విషమించి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పోతారం గ్రామ శివారులో కోళ్లఫాం యందు శనివారం చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు అదిలాబాద్ జిల్లాకు చెందిన దశరథ్(40),భార్య సంగోలి(35) ముగ్గురు పిల్లలతో కలిసి మూడు సంవత్సరాల క్రితం పోతారం గ్రామ శివారులోని గోపాల్ రెడ్డి యొక్క కోళ్ల ఫాం యందు కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.మే 30న దశరథం ఆనారోగ్యానికి గురవ్వగా చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లి తిరిగివచ్చారు.అనంతరం తిరిగి చికెన్ వండి ఇవ్వమంటూ భార్యతో దశరథం గొడవపడగా భార్య డాక్టర్ తినవద్దన్నాడంటూ బదులివ్వడంతో దంపతులిద్దరి మధ్య గొడవ తలెత్తింది.దశరథం గుర్తుతెలియని పురుగుల మందు సేవించి ఆత్మహత్య పాల్పడగా చికిత్సకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.బాధితుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మతి చెందాడని మతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

సిద్దిపేట పట్టణ హమాలి కార్మికుల పొట్ట కొడుతున్న సిమెంట్ కంపెనీలు

హమాలి కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ డిమాండ్.



నవ తెలంగాణ - సిద్దిపేట అర్బన్.

సిద్దిపేట పట్టణంలోని బిర్లా ఏ వన్ గోదాం నుండి బిర్లా .ఏ వన్ సిమెంట్ ను రిటైల్ గా అమ్మకూడదని, రిటైల్ గా అమ్మడం వలన షాపు లలో పనిచేసే హమలి కార్మికుల కు పని దొరకడం లేదని గోదాం ఇంచార్జ్ రమేష్‌కు హమాలి కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో దాదాపు నలబై సంవత్సరాలుగా దాదాపు రెండు వందల యాబై మంది హమాలి కార్మికులు సిమెంట్ షాపు లలో ఎగుమతి దిగుమతి చేస్తూ జీవిస్తున్నారని కుటుంబన్ని పోషించుకుంటున్నారని అన్నారు సిమెంట్ కంపెనీలు సిద్దిపేటలో గోదాములు ఏర్పాటు చేసినప్పుడు గతంలోలాగానే లారీ లలో షాపు లకు దిగుమతి చెయ్యలే తప్ప ఆటో లలో డెలివరీ చేయకూడదని అన్నారు లేనియెడల అన్ని సిమెంట్ గోదాంల ముందు సిమెంట్ షాపు లలో పని చేసే హమాలి కార్మికులతో నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో హమలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిట్ల మల్లేశం జిల్లా సహాయ కార్యదర్శిలు కర్ణాల చంద్రం తవుసుపల్లి. భిక్షపతి పట్టణ అధ్యక్షుడు చెక్క ఐలయ్య పట్టణ నాయకులు మురళి శ్రీనివాస్ రాజు బైరి శ్రీను తదితరులు పాల్గొన్నారులి

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



నవ తెలంగాణ - రాయపోల్

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మన్నె మహేశ్వరి (38) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. 20 సంవత్సరాల క్రితం మహేశ్వరికి తొగుటకు చెందిన లక్ష్మణ్ కు ఇచ్చి వివాహం జరిపించారు. కొంతకాలం తర్వాత కాపురంలో విభేదాలు వచ్చి అతడితో విడాకులు తీసుకుంది. ఆ తర్వాత కొద్ది రోజులకు హైదరాబాద్ కు చెందిన మహేష్ తో మళ్ళీ వివాహం చేసుకుంది. వారికి ఒక అబ్బాయి జన్మించారు. అనంతరం అతనితో సఖ్యత లేక మహేష్ నుంచి విడిపోయి హైదరాబాద్ కు చెందిన వేరే వ్యక్తితో సహజీవనం చేస్తుంది. ఈ నేపథ్యంలో మహేశ్వరి గత కొంతకాలంగా పిట్స్ వ్యాధితో బాధపడుతుంది. అప్పటి నుంచి తల్లి ఊరైన కొత్తపల్లిలోనే నివాసం ఉంటుంది. కుమారుడు భవిష్యత్తు గురించి మదనపడుతూ ఉండేది. శుక్రవారం రాత్రి అందరూ తిని నిద్రపోయిన తర్వాత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి పంగ నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు.

ఉరి వేసుకుని వ్యక్తి మృతి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సిద్దిపేట పాత బస్టాండ్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహ స్టాండ్ కు వ్యక్తి ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. సిద్దిపేట వన్ టౌన్ సీఐ లక్ష్మీబాబు తెలిపిన వివరాల ప్రకారం బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన కాటా కాస్పరాజ్ (58) 15 సంవత్సరాలుగా తన కుటుంబానికి దూరంగా ఉంటూ సిద్దిపేటలో కూలీ పని చేసుకుని ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు. కాగా శనివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ సర్కిల్ లో స్టాండ్ కి ఉరివేసుకొని చనిపోయినాడు, మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

చేతులు కోల్పోయిన కుటుంబానికి 30 వేల అర్థిక సహాయం



నవతెలంగాణ -నంగునూరు

రెండు చేతులకూ గాయాలైన కుటుంబానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చక్రధర్ గౌడ్ శనివారం 30 వేల అర్థిక సహాయాన్ని అందజేశారు. నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలోని ముడికే అయిలయ్య కుమారుడు వెంకటేష్ నెల క్రితం సిద్దిపేటలో ఉపాధి కోసం పనికి వెళ్లడం జరిగింది. ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌కు గురి కావడంవల్ల మోచేతి వరకు రెండు చేతులను కోల్పోవడం జరిగింది. ఈ విషయాన్ని తాజా మాజీ సర్పంచ్ తిప్పని రమేష్ ఫోన్ లో చక్రధర్ గౌడ్ కు తెలిపారు .వెంటనే స్పందించి ఆర్థిక సాయం కింద 30 వేల రూపాయలు, ఒక క్వింటాల్ బియ్యం ఇచ్చారు . మనోధైర్యం కోల్పోవద్దని బాధితునికి భవిష్యత్తులో ఆదుకుంటానని మాట ఇవ్వడం జరిగింది. ఆయన తో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు ద్యాగల రాజు, ముడుకే రాజయ్య, మంగళవారపు వెంకటేష్, రాగుల మైసయ్య, పుల్లూరి రవి, తిప్పని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు వరిని వేద సాగు ద్వారా చేపట్టాలి



నవతెలంగాణ-మర్కుక్

ఖరీఫ్ లో వరిని వేదసాగు ద్వారా చేపట్టాలని ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ సూచించారు. శనివారం మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో వరి వేదసాగు , అధిక సాంద్రత పద్ధతి ద్వారా పత్తి సాగు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు రైతులు ఖరీఫ్ సీజన్‌లో రైతులు ముందస్తుగా తీసుకోవాల్సిన ప్రణాళికల గురించి ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఏరువాక శాస్త్రవేత్తలు విజయ్, డా. పల్లవి మాట్లాడుతూ ప్రస్తుతం కూలీల కొరత ఉన్నందున రైతులను ఇబ్బందులు పడుతున్నారని, రోజురోజుకూ పెట్టుబడులు పెరిగి చిన్న, సన్నకారు రైతులు నష్టపోతున్నారన్నారు. వీటి అధిగమించేందుకు కొందరు రైతులు భిన్నంగా ఆలోచించి వరిసాగులో వెదజల్లే పద్ధతి వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. కూలీల కొరత అధిగమించడంతో పాటు పెట్టుబడి ఖర్చును కూడా తగ్గించుకుంటున్నారని, ఈ పద్ధతిపై వ్యవసాయ అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారన్నారు. రైతులు ఈ పద్ధతిలో అధిక దిగుబడులు సాధించాలంటే ఎరువుల యాజమాన్యం , నీటి యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. నూజివీడు కంపెనీ ప్రతినిధి నరసింహ రెడ్డి మాట్లాడుతూ మర్కుక్ 500 ఏకరాలలో వెద జల్లే పద్ధతి ద్వారా సాగు రైతులకు ఉచితంగా కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అందజేస్తున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరిలో విత్తనం వెదజల్లే పద్ధతతో రైతాంగానికి అనేక లాభాలున్నాయన్నారు. నారుమడి పద్ధతిలో ఎకరాకు 25-30 కేజీల విత్తనం అవసరం ఉంటుందని,నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుందన్నారు. నారు మడికి రూ. రెండువేలకు పైగా ఖర్చవుతుందని. వరినాటు కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుంచి రూ. 6వేలు ఖర్చు అవుతుందన్నారు. వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడానికి ఎకరాకు 8 నుండి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరమవుతుందని, కూలీల ఖర్చు అసలే ఉండదని,ఒక వ్యక్తి రోజుకి మూడెకరాల వరకు విత్తనం వేసుకోవచ్చన్నారు, దీంతో ఎకరాకు రూ. 6వేల నుంచి రూ. 8వేల వరకు ఖర్చు మిగులుతుందన్నారు. కలుపు యాజమాన్యంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని విత్తిన 3 రోజుల లోపు మరియు 20 రోజుల లోపు కలుపు మందులను పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద దాదాపు 500 ఎకరాలకు ఉచితంగా విత్తనాలను అందించినందుకు రైతుల తరఫున మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి నూజివీడు సీడ్స్ ప్రతినిధి నరసింహారెడ్డికి యాజమాన్యానికి కతజ్ఞతలు తెలియజేశారు.

నేడు గజ్వేల్లో పోటాపోటీగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

నవతెలంగాణ -గజ్వేల్ : రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఆదివారం గజ్వేల్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కాంగ్రెస్ క్యాడర్ మార్పు చేర్పులు మూలంగా గతంలో అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి అనేకమంది నాయకులు గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండాలు ఎగరవేయడంతో పాటు పార్టీ ప్రభుత్వం పిలుపు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తూముకుంట నర్సారెడ్డి తన కేడర్ను అప్రమత్తం చేశారు. నియోజకవర్గంలోని గజ్వేల్ , తూప్రాన్ మున్సిపాలిటీలో కార్యక్రమాలు హైలెట్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ తో పాటు కొండపాక మండల పరిషత్ కేంద్రం కాంగ్రెస్ పార్టీకి చేజిక్కింది. డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చేరడంతో కాంగ్రెస్ నియోజకవర్గంలో తన బలాన్ని రోజురోజుకు పెంచుకుంటుంది. ఈ నేపథ్యంలో జూన్ రెండును మరింత విజయవంతం చేసి కాంగ్రెస్ హైలెట్ కావాలని ప్రయత్నం చేస్తుంది. మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి క్యాడర్ సైతం తామేం తక్కువ కాదని కార్యక్రమాలు నిర్వహించేందుకు కాలు దువ్వుతుంది. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి ఆధ్వర్యంలో కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాడర్కు పిలుపునిచ్చారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రతి పల్లెకు చేరి గతంలో తాము చేసిన అభివద్ధిని ప్రజలకు వివరించాలని జాతీయ జెండాలు ఆవిష్కరించాలని క్యాడర్కు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గజ్వేల్ నియోజకవర్గంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో గజ్వేల్, తూప్రా మున్సిపాలిటీలతోపాటు గజ్వేల్, వర్గల్, ములుగు, మనోహరాబాద్, తూప్రాన్, కొండపాక, జగదేపూర్, మర్కుక్, కుకునూరు పల్లి మండలాల్లో పార్టీ క్యాడర్కు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పండ్లు ఫలాల పంపిణీ తో పాటు ఇతర కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. గజ్వేల్ నియోజకవర్గం లో కాంగ్రెస్,, బి ఆర్ ఎస్ పార్టీ నేతలు పోటాపోటీన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు.

అందుబాటులో జీలుగు విత్తనాలు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం గణేష్ పల్లిలో జీలుగు విత్తనాలు రాయితీ పై అందుబాటులో ఉన్నాయని మర్కుక్ మండల వ్యవసాయ అధికారి డా. టి.నాగేందర్ రెడ్డి సూచించారు.శనివారం మండలంలోని గణేష్ పల్లిలో గల అగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్ద రైతులకు జీలుగా విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీలుగు వేయడం వల్ల ఎకరానికి 10 టన్నుల పచ్చి రొట్ట లభిస్తుందని, 60 కిలోల నత్రజని, 15 కిలోల భాస్వరం, 50 కిలోల పొటాష్ భూమిలో కలుస్తుందన్నారు. జీలుగు వేసుకోవడం వల్ల నేల భౌతిక స్థితి మెరుగుపడి, భూమి గుల్లగా మారి నేలలోనికి నీరు ఇంకే గుణం పెరుగుతుందన్నారు. నేలలో సేంద్రియ పదార్థం వేయడం వల్ల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది , జీవ రసాయనిక చర్యల వలన నేల సారం పెరగడమే కాక, నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకుని ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచుకుంటుందన్నారు. భూమిలో రసాయన ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగపడతాయన్నారు. కలుపు మొక్కలు పెరగకుండా నివారించ వచ్చని, చౌడు భూముల పునరుద్ధరణకు ఉపయోగపడతాయని తెలియజేశారు. ఎకరానికి 12 నుండి 15 కిలోల విత్తనం అవసరమని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగదేవపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు,ఏఈవో విష్ణు వర్ధన్,రైతులు గడ్డం ప్రవీణ్ యాదవ్,ర్యాకం స్వామి,లింగం,బాబు,కిష్టారెడ్డి,సాయిగౌడ్,తదితరులున్నారు.

సహకార బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

పిల్లల భవిష్యత్తుకు ప్రత్యేక పథకాలు
డిసిసిబి బ్యాంక్ మేనేజర్ నాగభూషణం



నవతెలంగాణ -జగదేవపూర్


మెదక్ జిల్లా సహకార కేంద్రీయ బ్యాంక్ ఇటీవల ఇంటికి ఇంటికి డిసిసిబి బ్యాంక్ స్కీమ్ మరియు "సహకార బచ్చన్ భరోసా డిపాజిట్ స్కీమ్"ను ప్రారంభించిందని డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ నాగభూషణం శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకొని రూపొందించబడిందని అన్నారు. ఈ నూతన డిపాజిట్ పథకం చిన్నారుల భవిష్యత్తు కోసం నిర్దిష్ట పెట్టుబడులను అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద, తల్లిదండ్రులు లేదా సంరక్షకులు వారి పిల్లల పేరు మీద పొదుపు ఖాతాలను ప్రారంభించి, భవిష్యత్తులో పెద్ద మొత్తంలో పొదుపును సులభతరం చేయవచ్చు అన్నారు. మెదక్ జిల్లా సహకార కేంద్రీయ బ్యాంక్ ఈ పథకాన్ని ప్రారంభించడం లక్ష్యంగా పెట్టుకున్నది అని అన్నారు. చిన్నారుల ఆర్థిక భద్రతను సమర్థవంతంగా పరిరక్షించడం, పిల్లల విద్య, వివాహం లేదా ఇతర ముఖ్యమైన అవసరాలకు ఈ పథకం ద్వారా భవిష్యత్తులో సొమ్ము సేవ్ చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ స్కీమ్‌లో పునరావృత డిపాజిట్లు, వివిధ రకాల లోన్ ఉత్పత్తులు ఉన్నాయన్నారు. బంగారం ఋణాలు, గృహ ఋణాలు, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలకు ప్రత్యేక ఋణాలు, రైతులకు పంట ఋణాలు, విద్యా ఋణాలు, వాహన ఋణాలు, మహిళల కోసం స్వయం సహాయక సమూహాలు ఋణాలు, పిఎమ్ ఎఫ్ ఎమ్ యి మరియు పిఎమ్ఈజిపి లోన్లు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. పిల్లల భవిష్యత్‌ను నిర్ధారించడానికి పొదుపును ప్రోత్సహించడానికి "సహకార బచ్చన్ భరోసా" స్కీమ్ అత్యుత్తమ మార్గం అని తెలిపారు. మండల వ్యాప్తంగా రైతులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పూర్తి వివరాలను తెలుసుకొనుటకు జగదేవపూర్ డిసిసిబి బ్యాంక్ నందు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సమ్మత్,క్లార్క్ శివాని, క్యాషియర్ ఎండి యుషుఫ్, పిల్డ్ ఆఫీసర్ నాగరాజు,సబ్ సిబ్బంది అనిల్ రెడ్డి, ఖాతాదారులు తదితరులు ఉన్నారు.

బడిబాటను విజయవంతం చేయాలి



నవతెలంగాణ -నంగునూరు

ఈనెల 3 నుంచి 19 వరకు జరిగే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంగునూరు ఇంచార్జ్ మండల విద్యాధికారి సత్తు యాదవ రెడ్డి అన్నారు.శనివారం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో మాట్ల వేణుగోపాల్ అధ్యక్షతన మండల పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ బడులోని నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు.ఇంచార్జ్ ఎంపీడీవో వేణుగోపాల్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో జరిగే పనులను ఈ నెల 10లోగా పూర్తి చేసే విధంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. బడిబాట కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్. అనిల్ కుమార్,మండల విద్య నోడల్ అధికారి ప్రభాకర్ రావు, రాజగోపాల్ పేట ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఇంచార్జ్ ఐకేపీ ఏపీఎం పంగ లింగం, ప్రధానోపాధ్యాయులు రామ స్వామి గౌడ్,కనకయ్య, నాగార్జున రెడ్డి,రమేష్,సుధాకర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్, మనీష్ కుమార్, పొన్నామల్ల రాములు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్లు వెలుగు సిబ్బంది, సిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ-మద్దూరు

ఈనెల 3 నుండి 19వ తేదీ వరకు జరగనున్న బడిబాట కార్యక్రమం లో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్,అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3 నుండి 19వ తేదీ వరకు జరుగును బడిబాట కార్యక్రమంలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఆయన కోరారు.ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత దుస్తులు పాఠ్యపుస్తకాలు నోటి పుస్తకాలు మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కాజా మొయినుద్దీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, ఏపిఎం బాబురావు, సిసిలు, సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ-బెజ్జంకి

ఈ నెల 3 నుండి 19 వరకు నిర్వహించనున్న బడిబాట కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీఓ లక్ష్మప్ప అన్నారు.శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో బడిబాట కార్యక్రమంపై అయా శాఖల అధికారులు,ఉపాధ్యాయులతో ఎంపీడీఓ లక్ష్మప్ప సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎంపీపీ నిర్మల,ఇంచార్జీ ఎంఈఓ పావని,ఎంపీఓ విష్ణు వర్ధన్,ఏపీఎం నర్సయ్య,అయా శాఖల అధికారులు,ఉపాధ్యాయులు హజరయ్యారు.

ముగిసిన రెసిడెన్షియల్ హ్యాండ్ బాల్ సమ్మర్ కోచింగ్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని నాగపురి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏప్రిల్ 24 నుండి మే 18 వరకు ఉచిత రెసిడెన్షియల్ హ్యాండ్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్, అదేవిధంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు గంప విశాల నేతృత్వంలో మే 1 నుండి మే 31 వరకు నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె ఐలయ్య మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరాలు విద్యార్థులతో పాటు గ్రామీణ క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగ పడతాయని, ఈ శిబిరాన్ని తమ పాఠశాలలో నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ(ఏఏపీసీ) చైర్ పర్సన్ కేతోజు మాధవి కమిటీ సభ్యులతో పాటు ఉపాధ్యాయులు కష్ణమూర్తి, లక్ష్మణ్, శ్రీశైలం, నిరుపమా, మనోజ్ కుమార్, వేణుగోపాల్, మాధవి, సునీత భాయ్, శ్రీనివాస్, ఉమర్, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

ఎంతో నేర్చుకున్నా



బి.నాగరాణి , 9వ తరగతి , జెడ్పిహెచ్ఎస్, నాగపురి

ఈ క్యాంపు వల్ల నేను హ్యాండ్ బాల్ ఆట నేర్చుకోవడం వల్ల వేసవి సెలవులను సద్వినియోగం చేసుకున్నాను. టీవీకి అంకితం కాకుండా ఈ క్యాంపులో పాల్గొనడం వల్ల మానసిక ఆరోగ్యాన్ని, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకున్నాను. మా స్నేహితుల లాగా నేను కూడా జాతీయ స్థాయిలో పాల్గొనటానికి కృషి చేస్తాను.

మానసికంగా ఎంతో ప్రశాంతంగా ఉన్నా



నంద కిశోర్ 10 వ తరగతి, జెడ్పి హెచ్ ఎస్ నాగపురి

ఈ కోచింగ్ క్యాంప్ వల్ల నేను సెల్ ఫోన్ లో ఆటలు ఆడటం మానేసి గ్రౌండ్లో ఆటలు ఆడుతున్నాను. దీనివల్ల శారీరక ధృఢత్వంతో పాటు మానసికంగా ఎంతో ప్రశాంతంగా ఉంది....

మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన కొండపాశమ్మ సాగర్ నిర్వాసితులు



నవ తెలంగాణ- గజ్వేల్

కొండపాశమ్మ సాగర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను శనివారం కాంగ్రెస్ సినియర్ నాయకులు ఎడ్ల పొశయ్య ఆధ్వర్యంలో కలిసి వివరించారు. ఉన్న ఊరు భూములు కొల్పోయి కష్టాల కొలిమిలో ఉన్న నిర్వాసితులకు మూలుగుతున్న నక్క మీద తాటికాయ పడ్డట్టు ఉందని మంత్రికి వివరించారు. భూములు పారితోషికం రాక ఇళ్ళు కోల్పోయిన వారికి ఇంతవరకు ఇళ్ళు ఇవ్వకపొగ,పిల్లలకు కనీస పనులు లేక అల్లాడుతున్న పరిస్థితులను ఎదుర్కొంటున్నామని చెప్పుకొచ్చారు. ఎడ్లపొశయ్య తో పాటు నిర్వాసితులు పాల్గొని వారి సమస్యలను మంత్రి దష్టికి తిసుకపొవడంతో సానుకులంగా స్పందించి పరిష్కరిస్తానని హమీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో బాబు,నర్సింలు,కిష్టయ్య అధిక సంఖ్యలో నిర్వసితులు పాల్గొన్నారు.

రైస్ మిల్లులో అగ్ని ప్రమాదం..రూ.3లక్షల నష్టం

నవ తెలంగాణ -సిద్దిపేట అర్బన్

సిద్దిపేట పట్టణంలోని నర్సా పూర్ చౌరస్తాలో ఉన్న రాజరాజేశ్వరి రైస్ మిల్లులో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ రూమ్ లో ఉంచిన గోనె సంచులకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో పెద్ద ఎత్తున్న పోగతో పాటు, మంటలు వ్యాపించాయి. గమనించిన పనివాళ్లు, స్థానికులు వెంటనే స్పందించి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించడంతో పాటు, ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో, ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. ఈ సందర్భంగా మిల్లు యజమాని భూపతి మాట్లాడుతూ 3లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని తెలిపారు..

క్రికెట్ టోర్నీ ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జంకి : మండల కేంద్రంలోని మిని స్టేడియంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శనివారం ప్రారంభించారు.క్రికెట్ టోర్నీ నిర్వహాకులు,వరుకోలు, రేగుపల్లి గ్రామ క్రీడాకారులు పాల్గొన్నారు.




జన్మదిన శుభాకాంక్షలు
తల్లిదండ్రులు
దుర్గని మురళి కళ్యాణి


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
జూన్ 2
ముద్దం లక్ష్మీ
అధ్యక్షురాలు, మహిళా కాంగ్రెస్ పార్టీ
సిద్దిపేట జిల్లా.


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
కొంగరి రవి
కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మండల అధ్యక్షులు,
సిద్దిపేట జిల్లా


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
Mpo. సత్యనారాయణ
హరిబాబు


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
జూన్ 2
తెలంగాణ రాష్ట్రం కోసం
పోరాడిన సమస్త ప్రజలకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దినోత్సవ శుభాకాంక్షలు
వాహబ్
సిద్దిపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ రాష్ట్రం కోసం
పోరాడిన సమస్త ప్రజలకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దినోత్సవ శుభాకాంక్షలు
ప్రకాష్ రాథోడ్
కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,
మం॥ నారాయణఖేడ్, సంగారెడ్డి జిల్లా.


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
మంద ధర్మయ్య
వేల్పుల వెంకటస్వామి
బండెల బాలకిషన్


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
మాలోతు మంగ్యా నాయక్


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
జూన్ 2
గజ్వేల్ మండల మరియు సిద్దిపేట జిల్లా ప్రజలకు,
ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి... మం॥ గజ్వేల్, సిద్దిపేట జిల్లా.


తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
బ్యాగరి మల్లేశం
గ్రామ యూత్ అధ్యక్షులు


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
మెదక్ జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ
శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి... మెదక్ జిల్లా.


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
విజయ్‌కుమార్
కాంగ్రెస్ పార్టీ SC డిపార్ట్‌మెంట్
సిద్దిపేట జిల్లా చైర్మన్
నాగరిగారి ప్రీతం
రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
వనం అంజనేయులు యాదవ్
పత్రి నర్సింలు యాదవ్


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,
ప్రజా ప్రతినిధులకు, కాంగ్రెస్ నాయకులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
కలాలి పూజా రమేష్ గౌడ్
మాజీ సర్పంచ్ - డాకూర్
మం॥ అందోల్, సంగారెడ్డి జిల్లా


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ రాష్ట్రం కోసం
పోరాడిన సమస్త ప్రజలకు,
అమరవీరులకు, అధికారులకు,
ప్రజా ప్రతినిధులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దినోత్సవ శుభాకాంక్షలు
గొల్లపల్లి కనకయ్య
గొల్లపల్లి మహేష్
కాంగ్రెస్ నాయకులు


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన సమస్త ప్రజలకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
జంగర్ల గోవర్ధన్
కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన సమస్త ప్రజలకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
పులి క్రిష్ణ
రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ
శుభాకాంక్షలు
చంటి ప్రభు - అడ్వకేట్
మం॥ వట్టిపల్లి, సంగారెడ్డి జిల్లా


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి
తెలంగాణ అమరులకు, సమస్త ప్రజలకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ
శుభాకాంక్షలు
కర్ర రవికుమార్
కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు,
ఓయు జేఏసీ చైర్మన్,
మం॥ నారాయణఖేడ్, సంగారెడ్డి జిల్లా.


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
కరీం ఖాన్
ఖాజా ఖాన్
బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, సంగారెడ్డి జిల్లా ప్రజలకు,
ప్రజా ప్రతినిధులకు,
నాయకులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ
శుభాకాంక్షలు
కాలుష్య నివారణ జాయింట్ యాక్షన్ కమిటీ - తెలంగాణ

అధిక సాంద్రత పత్తి సాగు బహు బాగు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని గుబ్బడి గ్రామంలో శనివారం ఏఈఓ శ్రీలత ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి సాగు సాంప్రదాయ పద్ధతిలో కాకుండా అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసినట్లయితే రైతులకు ఎక్కువ దిగుబడి పొందవచ్చని సూచించారు. అధిక సాంద్రత ద్వారా సాగు చేసినట్లయితే మొక్క పొడవుగా పెరగకుండా 45, 65, 85 రోజులలో మెపి క్యాట్ క్లోరైడ్, అనే గ్రోత్ రెగ్యులేటర్ వాడడం వల్ల మొక్క పొడవుగా పెరగదు. దీనివల్ల ఆకు మందంగా పెరిగి రసం పీల్చు పురుగుల బెడద కూడా తక్కువ అవుతుంది. ఇక సాంప్రదాయ పద్ధతిలో పత్తిని సాగు చేస్తే నాలుగు నుంచి ఐదు సార్లు కలుపు తీయవలసి ఉంటుంది, అదే అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేస్తే రెండు నుంచి మూడుసార్లు మాత్రమే కలుపు తీయవచ్చు. కాబట్టి ప్రతి రైతు అధిక సాంద్రత పద్ధతిలోనే పత్తిని సాగు చేయాలన్నారు. అంతేకాకుండా విత్తనాలు కొనుగోలు విషయంలో కూడా జాగ్రత్తలు వహించాలని, లైసెన్స్ ఉన్న షాపుల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు.. కొనుగోలు చేసిన షాపు నుంచి తప్పనిసరిగా రిసిప్ట్ తీసుకోవాలని, ఆ రిసిప్టను పంటకాలం అయిపోయే వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం కార్యవర్గ ఎన్నిక



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని అంబేడ్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు ఏఐఏవైఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తాడిచెట్టు భూమయ్య శనివారం తెలిపారు.బెజ్జంకి పట్టణ నూతన అధ్యక్షుడిగా కొత్త బోనగిరి రాజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా మాంకాలి శివరాజు,ప్రధాన కార్యదర్శిగా బోనగిరి రాజయ్య,కార్యదర్శిగా రూపేష్, కోశాధికారిగా లింగాల శంకర్,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం రాజ్ కుమార్‌ను శాలువ కప్పి కార్యవర్గ సభ్యులు సన్మానించారు. గ్రామస్తులు పాల్గొన్నారు...

దశాబ్దిలో అభివృద్ధి వైపు పరుగులు



• అభివృద్ధికి చిరునామా కేసీఆర్



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టింది. 2014 తరువాత నియోజకవర్గంలో అభివృద్ధి ముఖచిత్రం మారింది. . 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేయడంతో ఈ మార్పు సాధ్యమైంది. మూడుసార్లు గెలిచి రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్ మార్కును చూపించారు. గతంలో ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర భవనాలు ఉన్నప్పటికీ వాటిచోట్ల ప్రభుత్వ కార్యాలయాలు ఓకే చోట ఉండాలని సమీకృత భవనాలు ఏర్పాటు చేశారు. ఎడ్యుకేషన్ సముదాయ భవనాన్ని ఏర్పాటు చేశారు. చిరు వ్యాపారుల కోసం 20 కోట్లతో వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను ఏర్పాటు చేసి సకల సౌకర్యాలు కల్పించారు. నియోజకవర్గంలో రైతు వేదికలు, పేదల కోసం ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఇలాంటి ఫంక్షన్ హాల్ రైతు వేదికలు లేకపోవడంతో గతతెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు వేదికలు ఫంక్షన్ హాల్‌లోనే పెళ్లిళ్లు, రైతుల వేదికల ద్వారా రైతుల సమస్యలను అవగాహన సదస్సులు నిర్వహించుకుంటున్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో స్మశాన వాటికలు అన్ని గ్రామాల్లో నిర్మించారు. 177 గ్రామాలు ఉండగా దాదాపు అన్ని గ్రామాల్లో స్మశానవాటికలు నిర్మించారు. చెత్త సేకరణ కోసం డంపు యార్డులు, అన్ని గ్రామ పంచాయతీలో పార్కులు ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి వేపుగా పెంచి ఆకుపచ్చ గ్రామాలుగా మార్చారు. ఈ దశాబ్ద కాలంగా నియోజకవర్గంలో కొంతవరకు మార్పు వచ్చిందని చెప్పాలి. నియోజకవర్గానికి నిధుల కొరుతా లేకపోవడమే అభివృద్ధిలో ప్రధాన ఆకర్షంగా నిలిచింది. రోడ్లు, మురికి కాలువలు, గజ్వేల్ రింగ్ రోడ్డు తదితర వాటిని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా గజ్వేల్ పట్టణం వేదికగా మహతి ఆడిటోరియం ఏర్పాటు చేసి ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రైవేట్ కార్యక్రమాలకు మంచి వేదికగా మారింది. గతంలో టెంట్లు వేసుకొని సమావేశాలు ఏర్పాటు చేసుకునేవారు. ఇప్పుడు మహతి ఆడిటోరియం అడ్డగా మారింది. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గం కేంద్రం గజ్వేల్లో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి ఏర్పాటు చేసి ప్రసూతి కేంద్రం, చిల్డ్రన్ ఆస్పత్రి ఏర్పాటు చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కేంద్రంలో అండర్ డ్రైనేజీ పనులతో పాటు మిషన్ భగీరథ నీటిని నియోజకవర్గంలో ఇంటింటికి కేసీఆర్ అందించడంతో మూడుసార్లు కేసీఆర్ విజయానికి తాగునీటి సౌకర్యమే తోడ్పడిందని రాజకీయ పరిశీలకులు భావిస్తుంటారు. అదేవిధంగా గజ్వేల్ నియోజకవర్గంలో కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టులు కూడా సమీపంలోనే నిర్మించుటతోపాటు అందులో గ్రామాలు కోల్పోయిన గ్రామాలు తన నియోజకవర్గంలోనే ఉండాలనేది అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్దేశంతోనే ములుగు మండలం తునికి బొల్లారం వద్ద కొండపోచమ్మ నిర్వాసితులకు కాలనీ నిర్మించగా మల్లన్న సాగర్ నిర్వాసితులకు గజ్వేల్ కేంద్రంగా ముట్రాజ్పల్లి సమీపంలో ప్రత్యేక కాలనీ నిర్మించారు. దశాబ్ద కాలంలో గజ్వేల్ రూపురేఖలను మార్పులు చేర్పులు చేసుకుందంటే కేసీఆర్‌తోనే సాధ్యమైందని స్థానికులు చెబుతున్నారు. ఇతర వ్యాధుల సంబంధించిన ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేశారు. అర్బన్ పార్కు, హెర్బల్ పార్కు, పాండవుల చెరువు టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దారు. ఇంత అభివృద్ధి జరగడానికి గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించడమే అభివృద్ధికి అడుగుపడ్డాయని చర్చించుకోవడం కనిపించింది.





ఘనంగా హనుమాన్ జయంతి













నవతెలంగాణ- గజ్వేల్

హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం గజ్వేల్ పట్టణంలో హనుమాన్ మాలదారులు పలు దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగానే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ నేతి చిన్న రాజమౌళి, మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, కౌన్సిల్ సభ్యులు ఉప్పల మెట్టయ్య, చందు, కో ఆప్షన్ సభ్యులు డ్రం కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, నాయకులు రవీందర్, మామిడి శ్రీధర్, నాగరాజు గౌడ్, బాల్ కుమార్, దుర్గాప్రసాద్, బిక్షపతి, మామిడి కుమార్, రామచంద్ర చారి తదితరులు పాల్గొన్నారు

నవ తెలంగాణ - సిద్దిపేట

వాసవి క్లబ్, యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద అన్నదానం నిర్వహించినట్లు జోన్ చైర్మన్ చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపీసీలు గంప కష్ణమూర్తి, పూల్లూరి శివకుమార్, వాసవి క్లబ్ అధ్యక్షులు చకిలం రవి, హరికిరణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్.

హనుమాన్ జయంతి పురస్కరించుకుని శనివారం హుస్నాబాద్ పట్టణంలోని శివాజీ నగర్ లోని శ్రీ దాస ఆంజనేయస్వామి దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐలేని శంకర్ రెడ్డి, ఆకుల వెంకన్న, వాలా సుప్రజా నవీన్ రావు, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, కొమరవెల్లి రవీందర్, ఐలేని మాధవరెడ్డి, పూజారి పవన్ శర్మ, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -దుబ్బాక

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని దుబ్బాక పురపాలిక కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం లో వైశాఖ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ పూజల్లో దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ హరి సింగ్, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు వెంకటేశం,కమలాకర్,మల్లేశం, రాజేందర్,స్వామి, శివ,నర్సింగరావు, లడ్డు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

హనుమాన్ జయంతి సందర్భంగా దూల్మిట్ట, మండలంలోని జాలపల్లి, గ్రామంలో ఎంపిటిసి చేట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్, ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్దూరు మండల కేంద్రంలో ఆలయ అర్చకులు పానుగంటి తిరుపతయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు కంఠ రెడ్డి జనార్ధన్ రెడ్డి, గిరి కరుణా తిరుపతి యాదవ్, బూర గంగాధర్, గ్రామస్తులు రాంప్రసాద్, నర్సింలు, వెంకటయ్య, భాస్కర్ రెడ్డి, రామ్ రెడ్డి, రాజేశం, సతీష్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలో పలు గ్రామాల్లో హనుమాన్ మాలదారులు హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని మామిడాల గ్రామ సమీపంలో రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి వ్యవసాయ క్షేత్రం ఉండటంతో అందులో హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు కడపల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెట్లకు రక్షణ కల్పించాల్సింది ఎవరు..?

నవ తెలంగాణ-రాయపోల్

ప్రభుత్వాలు హంగు అర్భాటాలతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి రోజురోజుకీ అంతరించిపోతున్న అడవుల విస్తీర్ణాన్ని పెంచడానికి వివిధ రకాల కార్యక్రమాల పేరుతో మొక్కలను నాటుతున్నారు. హరితహారం ద్వారా గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో మొక్కలు నాటుకుంటూ వాటిని సంరక్షించే బాధ్యత ప్రజలను భాగస్వాములు చేస్తూ అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకున్నారు. కరోనా మహమ్మారి వలన ఆక్సిజన్ విలువ అవసరం అందరికీ తెలిసినప్పటికీ మొక్కలను పెంచడంలో మాత్రం ప్రజలు సహకరించడం లేదు. ప్రస్తుతం ఎండాకాలంలో 50 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావడం విపరీతమైన ఎండల వలన ప్రజలు తట్టుకోలేనంత తీవ్రస్థాయిలో ఎండ తీవ్రత ఉంటుంది. అలాగే వాతావరణ కాలుష్యం, చెట్ల నరికివేత వలన వాతావరణంలో ఉండే వాయువులలో ఆక్సిజన్ పరిమాణం రోజు రోజుకు తగ్గిపోతుంది. దానివలన ఓజోన్ పొరకి రంధ్రాలు పడి సూర్యుని నుండి వెలువడే అతినీలలోహిత కిరణాలు మానవులు, జంతువులు, వృక్షాల మీద నేరుగా పడి వివిధ రకాల వ్యాధులు సంభవిస్తున్నాయి. ప్రాణకోటికి జీవాధారమైన ఆక్సిజన్ వాయువు ఉత్పత్తి పెరగాలంటే కరువు కాటకాలు లేకుండా సరైన మోతాదుల వర్షాలు కురవాలంటే అధిక శాతంలో చెట్లను పెంచాలి. అది రేపటి తరాలకు భవిష్యత్తును ఇస్తుంది. అలాంటిది మరిచి రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి గ్రామంలో ఎల్లమ్మ గుడి వద్ద ఒక రైతు హరితహారంలో నాటగా, ఏపుగా పెరిగిన నాలుగు చెట్లను నరికివేశాడు. ఒక్క మొక్క నాటడానికి ఉపాధి హామీ పథకంలో డబ్బులు చెల్లించి చెట్టుకు అవసరమైన నీరు పోసేందుకు కూలీకి డబ్బులు చెల్లించి ఎంతో ఖర్చు పెట్టి మొక్కలను పెంచుతున్నారు. అవి మొలకెత్తి పెరిగిన తర్వాత ఎవరి ఇష్టానుసారంగా వారు నరుక్కుంటూ వెళ్తున్నారు. దాని వలన తీవ్ర ప్రమాదం ఏర్పడుతుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇలా చెట్లను నరికివేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటే అడవుల విస్తీర్ణాన్ని పెంచడంలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. లేనియెడల బూడిదల పోసిన పన్నీరులాగే నీరుగారిపోతుంది.



పదవి విరమణ చేసిన అధ్యాపకురాలు





నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకురాలిగా పని చేసిన మంజుల పదవి విరమణ శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రో. పి.వి.ఉమా శశి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు మంజుల ఎంతో సేవ చేశారని అన్నారు. ఆమె పర్యవేక్షణలో చాలామంది విద్యార్థులు ఎమ్మెస్సీ, బీఈడీ, సాఫ్ట్వేర్ జాబ్స్, మెడికల్ ఫీల్డ్ లో జాబ్స్ లో సెట్ అయినారు అని వివరించారు. అనురాధ, వసుంధర, గౌతం, అమూల్య మంజులతో ఉన్న బాంధవ్యాన్ని వివరించారు. మాజీ ప్రిన్సిపాల్, మంజుల భర్త సత్యసాగర్ కూడా తన భార్య క్రమశిక్షణను వర్కు కమిట్మెంట్‌ను కొనియాడారు. పదవి విరమణ చేసిన మంజుల మాట్లాడుతూ గజ్వేల్ ప్రభుత్వ మహిళ కళాశాలలో పనిచేయడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కళాశాలలోని విద్యార్థుల క్రమశిక్షణ, అధ్యాపకుల ఐక్యత నాకు ఎంతగానో నచ్చిందన్నారు. . ఇంత మంచి కళాశాలను విడిచి వెళ్తున్నందుకు నాకు చాలా బాధగా ఉంది అని కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర మరియు బంధువులు, మిత్రులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఇందులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమారాణి, డాక్టర్ జయరాజ్, డాక్టర్ సౌజన్య కస్తూరి, శ్రీలత, సరోజా, సరోజన, అన్వర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

సీపీఐ నాయకుల డిమాండ్

అక్రమార్కులపై తహశీల్దార్ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి

తహసీల్ పక్కన అక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలోని తహసీల్ పక్కన ప్రభుత్వ భూమిని అక్రమించి ఏర్పాటుచేసిన వెంచర్‌ను సీపీఐ నాయకులు సందర్శించి పరిశీలించారు. సర్వే నెంబర్ 643 యందు అక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో లే అవుట్ నిర్మాణానికి ఎంపీడీఓ అనుమతులు జారీ చేయడంలో అంతర్యమేమిటో బహిర్గతం చేయాలని సీపీఐ నాయకుడు సంగెం మధు అగ్రహం వ్యక్తం చేశారు. తహసిల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించి సర్వేయర్‌తో తక్షణమే కొలతలు నిర్వహించి వెంచర్ ఏర్పాటు చేసిన అక్రమార్కులపై చర్యలు తీసుకుని అక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు.









